నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం 15, మార్చి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

## త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



2 లో..

# గంజి బాబు

## మట్కా జూదానికి బాస్

- గంజి బాబు శిష్యుల మట్కా నిర్వాహణకు అడ్డే లేదా???
- ఏమీ తెలియనట్టు కలరింగ్ ఇస్తున్న గంజి.
- పోలీస్ స్టేషన్లలో కేసు నమోదు అయిన తీరు మారలేదు.
- మేజ్ రూపంలో ఆటకు 25శాతం కమీషన్
- సాంకేతికతతో కొంతపుంతులు తొక్కుతున్న జూదం
- పేదలు, కార్మికుల జీవితాలు గంజి పాలు




లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- తక్కువ సమయంలో ఎక్కువ సొమ్ము సంపాదించాలన్న పేదలు, సామాన్యుల అత్యాశ జూద కేంద్రాల నిర్వాహకులకు కాసుల పంట పండిస్తోంది. జిల్లా కేంద్రంలో లక్ష్మీదేవిపల్లి మండలంలో మట్కా జూదాలకు కేంద్రమైంది. కొత్తగూడెం లక్ష్మీదేవి పల్లి ఏరియాలలో కూలి పనిచేసే చాలామంది నిరుపేదలు కూలీలు తోపుడు బండ్ల వ్యాపారులు చిరు వ్యాపారులు కొందరు హమాలీలు మట్కా కు అలవాటు పడి కుటుంబాలు గంజి పాలు చేసుకుంటున్నారు. పలుమార్లు పోలీసులకు పట్టుబడి కేసులు నమోదు అయినా కానీ నిర్వాహకులు తీరు మారడం లేదు లక్ష్మీదేవిపల్లి మండలం లోని ప్రశాంత్ నగర్, చాతకొండ, బావర్చి సెంటర్,హేమచంద్రపురం, కొత్తగూడెం పట్టణంలోని ప్రధాన కూడలిలో గల బెల్ట్ షాప్, రైల్వే స్టేషన్, ఏరియాలలో మట్కా జూదం మూడు పువ్వులు ఆరు కాయలు గా సాగుతుంది.

2 లో..

## భద్రాచల రామాలయ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయండి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



2 లో..

# మండలంలో అక్రమంగా గ్రావెల్ మట్టి తవ్వకాలు

- గుట్టల్లో, చెరువుల్లో అడ్డగోలు తవ్వకాలు
- వందలాది ట్రాక్టర్లతో తరలింపు,
-రెవిన్యూ, ఫారెస్ట్ అధికారులు ట్రాక్టర్ల యజమానుతో కుమ్మక్కు??
- రోడ్లు ధ్వంసమవుతున్నా పట్టించుకోని అధికారులు.



2 లో..

# మండలంలో అక్రమంగా గ్రావెల్ మట్టి తవ్వకాలు



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)– చర్ల మండలంలో మట్టి, గ్రావెల్ తోలకాలు రాత్రి పగలు తేడా లేకుండా బహిరంగంగానే సాగుతున్నాయి, గతంలో మట్టి ఇసుక గ్రావెల్స్ తోడాలంటే అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టించిన అధికారులు ఇప్పుడు ఏమే పట్టనట్టు వ్యవహరించడంతో వారి ప్రోత్బలం తోటే ఈ వ్యవహార నడుస్తుందని ప్రజలు వాపోతున్నారు. భారీ యంత్రాలతో తీసి ట్రాక్టర్లలో తరలించుకుపోతున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే అనుమతులు ఉన్నాయని చెబుతున్నారు. కనీసం గ్రామంలో ఉండే సచివాలయం సిబ్బంది కూడా పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులకు చెబితే మా పని కాదన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. మండలంలో మాత్రం చెరువుల్లో, గుట్టలతో సహా మట్టి తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. గ్రామాల్లో చోటా నాయకులు, ట్రాక్టర్ యజమానులు సిండికేటుగా మారి మట్టి , గ్రావెల్ తవ్వకాలు చేపడుతున్నారు. దీంతో చెరువులు పూర్తిగా ఆనవాళు కోల్పోతున్నాయి. గుట్టలు కూడా నేలమట్టం అయిపోతున్నాయి ఇప్పటికే చెరువులలోని సారమంతా దెబ్బతిన్నాయి. రోజుకు వందల సంఖ్యలో ట్రాక్టర్లు మట్టి లోడ్లతో రాకపోకలు సాగిస్తుండడంతో రోడ్లు సైతం కోతకు గురై బలహీనంగా మారుతున్నాయి. దీంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. మట్టి తవ్వకాలను అడ్డుకునేందుకు రెవెన్యూ అధికారులు కొంతమంది సిబ్బందిని నియమించారు. అయితే, వీరు ట్రాక్టర్ యజమానులు నుంచి మామూళ్లకు కక్కుర్తిపడి మట్టి తవ్వకాలను అడ్డుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. మరోపక్క , రెవెన్యూ, అటవీ శాఖల మధ్య సమన్వయం కొరవడింది. సమష్టిగా మట్టి తవ్వకాలను నియంత్రించాల్సింది పోయి తమ పనికాదన్నట్టు ఇరుశాఖల సిబ్బంది వ్యవహరిస్తుండడం విమర్శలకు తావిస్తోంది.

**–నిబంధనలకు తూట్లు..**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రావెల్, మట్టి తవ్వకాలు చేపట్టాలంటే మైనింగ్, రెవెన్యూ, అటవీ శాఖల నుంచి అనుమతి తీసుకోవాలి. క్యూబిక్ మీటర్ తవ్వకానికి రూ.150 నుంచి రూ.200 వరకు ప్రభుత్వానికి చెల్లించాలి. ఆ తరువాతే తవ్వకాలు చేపట్టాలి. కానీ, ఇవేమీ చర్ల మండలంలో కనిపించడం లేదు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. ప్రస్తుతం మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో మట్టి గ్రావెల్ జోరుగా సాగుతున్నాయి. కొన్నిచోట్ల లోతట్టు ప్రాంతాల్లో నీ వెంచర్లకు మట్టి అవసరం కావడంతో దానికి గిరాకీ పెరిగింది. ప్రభుత్వ స్థలాలు, చెరువుల్లో మట్టి, గ్రావెల్ తవ్వకాలు చేపట్టి ట్రాక్టర్లు, టిప్పర్లలో తరలిస్తున్నారు. ఒక ట్రాక్టరు లోడు రూ.1000 పైమాటే. ఏకంగా యంత్రాలు పెట్టి తవ్వేస్తున్నారు. అడుగుల మేర లోతులో మట్టిని తీసి ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో ఏ చెరువు చూసినా గోతులమయంగా మారిపోయింది. కొన్ని గ్రామాల్లో గ్రామాభివృద్ధి పేరిట తవ్వకాలు చేపడుతున్నారు. లోడుకు రూ.50, రూ.100 రేటు కట్టి తరలిస్తున్నారు. బయట మాత్రం ట్రాక్టర్ మట్టి లోడును రూ.1000కి విక్రయిస్తున్నారు. అంత ధర ఎందుకంటే మైనింగ్ శాఖ, రెవెన్యూ, అటవీ శాఖకు డబ్బులు కడుతున్నామని అక్రమార్కులు చెబుతున్నారు. మట్టి తవ్వకాలపై తహసీల్దార్, అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. వారు పూర్తిస్థాయిలో స్పందించకపోవడంతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు చెప్పారు. కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కారల్ మార్క్స్ కు ఘనంగా నివాళులర్పించిన సిపిఎం పార్టీ శ్రేణులు

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్). మానవాళి మనుగడకు అడుగులు వేసిన తత్వవేత్త కారల్ మార్క్స్ అని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి అబ్దుల్ నభి అన్నారు. గురువారం సిపిఎం పార్టీ కార్యాలయంలో కార్లు మార్క్ చిత్రపటానికి అబ్దుల్ నబి తో పాటు పార్టీ శ్రేణు లు 141వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. పెట్టుబడిదారు సమాజాన్ని గడగడ లాడించిన ప్రపంచ మేధావి కారణం మార్క్స్ అని వారు కొనియాడారు. వందల ఏళ్ల క్రింద రాసిన పెట్టుబడి గ్రంథాన్ని అమెరికా ఆర్థిక సంక్షోభం ఏర్పడ్డాక ప్రపంచం యావత్తు నాడు కారల్ మార్క్స్ రాసిన పెట్టుబడి గ్రంథాన్నిపట ణం చేస్తున్నారంటే కార్ల మార్క్స్ 100 ఏళ్ల క్రితమే సమాజ మార్పు అనివార్యమని పెట్టుబడిదారు సమాజం అంతరించిపోతుందని సోషలిస్టు సమాజం ఏర్పడుతుందని ఆయన ఆనాడే అన్నారని తెలిపారు. సంపద ఒకచోట పోగుబడితే కార్మిక కర్షక విప్లవం వస్తుందని తెలిపిన మహనీయుడు కారల్ మార్క్స్ అని వారన్నారని తెలిపారు.ప్రపంచ గమనం సమాజ మార్పు శాంతి సమాన త్వం,సౌభ్రాతృత్వం కోసం అహర్నిశలు కృషిచేసిన మహనీయుడు కారల్ మార్క్స్ క్స్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాల్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, దారావత్ రాందాస్, గడ్డ వెంకన్న, కత్తి నరసయ్య, కౌసల్య,ప్రమీల,సృజన తదితరులు పాల్గొన్నారు.



## కార్మికనేత రామారావు మరణం కార్మికులకు ఎంతో నష్టం.- కొండపల్లి.

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్).**



అలుపెరగని కార్మిక నేత రామారావు మరణం కార్మికులకు ఎంతో నష్టమని ఐఎఫ్టియు జిల్లా నాయకులు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. కూరపాటి రామారావు సంస్కరణ సభను ఈ నెల 17న వరంగల్ లో ఇఫ్టు జాతీయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సందర్భంలో సంతాప సభ గోడపత్రికలను ఇల్లందులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొండపల్లి మాట్లాడుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ నాయకులకు కామ్రేడ్ కూరపాటి రామారావు జీవితాంతం,కార్మిక ఉద్యమ నాయకుడిగా పనిచేశాడని, ఎన్నో కష్టాలు జైలు జీవితాలను అనుభవించాడని అన్నారు. ఈ నెల 17న వరంగల్ లో ఇఫ్టు జాతీ అనారోగ్యంతో మరణించిన కామ్రేడ్ కూరపాటి రామారావు సంతాపసభ గోడపత్రికను ఇల్లందులో ఆవిష్కరించామని తెలిపారు. కొండపల్లి మాట్లాడుతూ వరంగల్ నగరంలో ఆజా%శీ%జాయ్ మిల్లు కార్మికులను ఆర్గనైజ్ చేశాడని అనేక యూనియ న్ లను నిర్మాణం చేయడమే కాకుండా సంఘటిత,అసంఘటిత కార్మిక సంఘాల నాయకుడిగా ఎదిగాడని,ప్రింటింగ్ మరియు బైండింగ్ వర్కర్స్ యూనియన్ ను పెట్టి అనేక హక్కులను సాధించాడ ని వివరించారు.ఉద్యమ అవసరాల రీత్యా విజయవాడకి వెళ్లి అక్కడ కార్మిక, ప్రజాసమస్యలపై ఉద్యమా లు జరిపి ఐఎఫ్టియు అభివృద్ధిలో క్రియా శీలక పాత్రను పోషించాడని వివరించారు.రామారావు మరణం విప్లవ కార్మిక ఉద్యమానికి తీరని నష్టకరమైందని ఆయన అన్నారు. వరంగల్ లో జరిగే సంతాపసభను జయప్రదం చేయాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహేందర్, శ్రీనివాసు, లోకేష్, దేవేందర్, ఇంతియాజూ పాల్గొన్నారు.

# భద్రాచల రామాలయ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయండి.

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – గురువారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో భద్రాచల రామాలయ అభివృద్ధి ప్రణాళిక, భూసేకరణ తదితర అంశాలపై దేవాదాయ, రెవెన్యూ, భూమి, కొలతలు, గ్రామపంచాయతీ, ఐటిడిఏ అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భూసేకరణ కు భద్రాచల తాసిల్దార్, గ్రామపంచాయతీ ఈవో, రామాలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మండల సర్వేయర్ తో కూడిన జాయింట్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఆలయ అభివృద్ధికి అవసరమైన భూ సేకరణ కు సంబంధించిన ప్రణాళికలను మూడు రోజుల్లోగా నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా భూనిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కింద ఇవ్వవలసిన అనుకూలమైన భూమిని గుర్తించవలసిందిగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేసి సోమవారం నాడు నివేదికలు అందజేయాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆదేశించారు. భద్రాచల రామాలయ భూములకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న కోర్టు కేసుల పూర్తి వివరాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆలయ ఈవో రమాదేవిని, భద్రాచలం ఆర్డిఓ దామోదర్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, భద్రాచలం తాసిల్దార్ శ్రీనివాస్, భూమి కొలతలు, సర్వే ఏడి కుసుమకుమారి, కలెక్టరేట్ సూపర్డెంట్ రమాదేవి, డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్, కలెక్టరేట్ భూ సేకరణ సీనియర్ సహాయకులు యాసిన్ పాషా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గంజి బాబు... మట్కా జూదానికి బాస్






పోలీసుల కంట పడకుండా కొందరు సెల్ఫోన్లో నిర్వహణ చేస్తూ మరికొందరు కూలి పని తోపుడుబండ్ల నిర్వహణ చేసుకునే పేదల దగ్గర నుంచి చిట్టీల రూపంలో తీసుకొని ఈ దందాలు కొనసాగిస్తున్నారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారులు మట్కా జూదం పై ఉక్కు పాదం మోపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – మారుమూల గిరిజన గ్రామాలకు త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. గురువారం ఐడిఓసి సమావేశపు హాలులో ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా అటవీశాఖ అధికారి కోటేశ్వరరావు, తదితర అధికారులతో జిల్లాస్థాయి ఆర్ ఓ ఎఫ్ ఆర్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పూసుకుంట, ఆళ్లపల్లి, కరకగూడెం వంటి మారుమూల గిరిజన గ్రామాలకు తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 634 మంది ఆర్‌ఓఎఫ్ఆర్ పట్టాదారులకు బోర్లు వేసుకునుటకుగాను అనుమతి మంజూరు చేశారు. బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో భాస్కర్ నగర్ రోడ్డుకి సంబంధించి త్వరితగతిన ఫామ్–బి రిపోర్టు ఇవ్వవలసిందిగా డీఎఫ్ఓ కోటేశ్వరరావును ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటీడీఏ ఏపీఓ జనరల్ డేవిడ్‌రాజ్, కరకగూడెం జెడ్పీటీసీ కాంతారావు, కలెక్టరేట్ ఓఎస్ డి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**
**-మండలంలో రూ.118.5లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**





సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)- ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుతానని, అందుకు అధికారులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలోని సుజాతనగర్, నిమ్మలగూడెం, కొత్త అంజనాపురం, పాత అంజనాపురం, నాయకులగూడెం, రాఘవాపురం, దేగలమడుగు, సీతంపేట బంజర తదితర గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల్లో రూ.118.5లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులకు గురువారం కూనంనేని శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి, సంబంధిత శాఖల మంత్రులకు, అధికారులకు నివేదిక అందించామని తెలిపారు. ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం ఉండేలా అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, ప్రభుత్వం నుంచి విడుదలవుతున్న నిధులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతాలోపిస్తే ఉపేక్షించేది లేదని, పదికాలాలపాటు నిలినిలిచివుండేలా నిర్మాణాలు జరగాలన్నారు. పనుల నాణ్యతగా జరిగేలా పర్యవేక్షించాల్సిన భాద్యత అధికారులదే కాదని ప్రజలు సైతం దృష్టి సారించాలని సూచించారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, తాసిల్దార్ జి శిరీష, ఎంపిడివో వెంకటలక్ష్మి, డిఈ సత్యనారాయణ, ఆర్ఐ టి.బాబు, సర్పంచ్ బండి రమేష్, ఏఈ మల్లికార్జున్, ఎంపీఓ ఖాన్, ఏఈ శివలాల్, ఎంపీటీసీ భూక్యా పద్మావతి, సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు, స్థానికులు కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు రావు, మదన్ సింగ్ కృష్ణ, కొమారి కృష్ణ, వేల్పుల భాస్కర్, భూక్యా శ్రీను, భూక్య కృష్ణ, భూక్యా రమేష్, శేఖర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సకల సదుపాయాలతో షాపింగ్ నిర్మాణాలు చేపట్టాలి

**- ప్రతి వ్యాపారికి న్యాయం జరిగేలా కేటాయింపు జరుగుతుంది**
**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**
**- వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన షాపింగ్ కాంప్లెక్ నిర్మాణాలు శంకుస్థాపన**



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- సకల సదుపాయాలతో వ్యాపారాయోగ్యంగా షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణాలు చేపట్టాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సంబంధిత అధికారులకు సూచించారు. లక్ష్మీదేవిపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో రూ.184లక్షల వ్యయంతో నిర్మించనున్న 21 షాపుల నిర్మాణానికి గురువారం కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాత్కాలిక షెడ్లల్లో వ్యాపారాలు చేసుకుంటూ ఇబ్బందులు పడుతున్న పరిస్థితిలో పక్కా నిర్మాణాలకు రూ.184.00లక్షలు కేటాయించి నిర్మాణాలు చేపడుతున్నామని త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేసి వ్యాపారులకు అప్పగించేవిధంగా అధికారులు చొరవతీసుకోవాలని కోరారు. ఇక్కడ సుదీర్ఘకాలంగా వ్యాపారం చేసుకుంటున్న వ్యాపారులకు న్యాయం జరిగేలా కేటాయింపు జరుగుతుందని, ఈ విషయంలో వ్యాపారులు అపోహపడొద్దని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేతున్నానని, అనతికాలంలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా కొత్తగూడెంను తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, గనిగళ్ల వీరాస్వామి, గెద్దాడు నగేష్, ఎంపీటీసీ సునావత గోవింద్, స్థానికులు తూము చౌదరి, పూనెం శ్రీనివాస్, పెద్దబాబు, గుత్తుల శ్రీనివాస్, మిర్యాల రాము, హేమంత్, తాటి బాలకృష్ణ, జేజావత్ బద్రు, హమాలీ కార్మికులు వ్యాపారులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ్ అభియాన్ పౌష్టికాహార వారోత్సవాలు

**-పాల్గొన్న సిడిపిఓ జ్యోతి...**

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిధిలోని రాచురుపల్లి గ్రామంలో ఐసిడిఎస్ మండల అధికారిణి జ్యోతి ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ పౌష్టికాహార వారోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు పూలు పండ్లతో ఘనంగా శ్రీమంతాలు, పిల్లలకు అన్న ప్రాసన్న కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఐసిడిఎస్ సిడిపిఓ జ్యోతి మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు పిల్లలకు పంచుతున్న ఆహారంలో ఉన్నటువంటి పోషకాలను ఆమె వివరించారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా గర్భం దాల్చిన నాటినుండి కారుకు అయ్యేవరకు గర్భిణీ మహిళలకు పిల్లలకు వేలకోట్ల రూపాయలు వెచ్చించి ప్రభుత్వం అందిస్తున్న పోషకాలతో కూడిన ఆహారాన్ని వాడడం వలన అనారోగ్యం వారి నుండి ఆరోగ్యాలను కాపాడుకోవచ్చు అని అన్నారు. ఈ క్రమంలోనే గ్రామాలలో ఉండే నివాస పరిసర ప్రాంతాలలో ఆకుకూరలు, కూరగాయలు పెంచుకొని నిత్యం ఆకుకూరలు, కూరగాయలతో కూరలు తినడం వలన పుష్కలంగా పోషకాలు లభిస్తాయన్నారు. అనంతరం పోషణ్ అభియాన్ పౌష్టికాహారల వారోత్సవాలు సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి, అంగన్వాడి సూపర్వైజర్లు, ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు, అంగన్వాడి ఆయాలు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.



## కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ



కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)- జిల్లా ఆర్మడ్ రిజర్వు విభాగంలో పనిచేస్తూ గత సంవత్సరం అక్టోబర్ నెలలో మరణించిన ఏ ఆర్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ కుటుంబానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన చేతుల మీదుగా రూ 8లక్షల 60వేలను చెక్కు రూపంలో గురువారం అందజేశారు.ఈ నగదులో భద్రతా ఎక్స్గ్రేషియా రూ.8,లక్షలు, కార్పస్ ఫండ్ రూ.50వేలు, విడో ఫండ్ రూ 10వేలను చెక్కు రూపంలో వారి కుటుంబానికి అందజేయడం జరిగిందని తెలియజేసారు.అనంతరం వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ శాఖ తరపున ఎలాంటి అవసరమున్నా వెంటనే తమని సంప్రదించాలని తెలియజేసారు.పోలీస్ అధికారులు, సిబ్బంది తమ తమ ఆరోగ్యాల పట్ల ఎల్లప్పుడూ జాగ్రత్తలు వహించాలని ఈ సందర్భంగా సూచించారు. మరణించిన పోలీసుల కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, జిల్లా పోలీస్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ మధు, తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా, తాటి, జడ్పిటిసి పైడి..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - మండల పరిధిలోని పలు గ్రామాలలో గురువారం జరిగిన శుభకార్యాలలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు లు హాజరయ్యారు.ఈ క్రమంలో జమేదార్ బంజర గ్రామంలో కొమరం జోసఫ్ కుమార్తె పుట్టినరోజు వేడుకలలో పాల్గొని అక్షింతలు వేసి పాపను ఆశీర్వదించారు. రంగు వారి గూడెం లో జరుగుతున్న గద్దం వెంకటేశ్వరరావు కుమార్తె హేమ వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన దంపతులకు పట్టు వస్త్రాలను బహూకరించి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సీనియర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ మండల నాయకులు ఆళ్ల జంగం, నాయకపోడు కుల సంఘం నాయకులు రావుల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.





# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**-సిఐటియు జిల్లా నాయకులు బాల నర్సారెడ్డి, గడ్డం స్వామి**
**-ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఎదుట ధర్నాకు దిగిన ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులు.**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- ఔట్సోర్సింగ్ కార్మికులకు ఏడు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఎదుట గురువారం ధర్నా నిర్వచాహించారు. శానిటేషన్,సెక్యూరిటీ, పేషంట్ కేర్ ల్యాబ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరిండెండెంట్ డాక్టర్ రామకృష్ణకు సమస్యలతో కూడుకున్న మెమోరండం అందించారు. సానుకూలంగా స్పందించిన సూపర్డెంట్ రామకృష్ణ రెండు రోజుల్లో వేతనాలుచెల్లించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులుఎంబీ నర్సారెడ్డి, గడ్డం స్వామి మాట్లాడుతూప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో శానిటేషన్ వర్కర్స్, సెక్యూరిటీ గార్డ్స్ ల్యాబ్ విభాగాలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు గత ఏడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణ ప్రభుత్వము కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల్లో బకాయిలు వేతన చెల్లించకుంటే ఈ నెల 17న అన్ని రకాల పనులు వేసి నిర్వాదిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు చెల్లిస్తామని చెప్తుందని కానీ కాంట్రాక్టు కార్మికులకు ఏడు నెలలుగా జీతాలు రాకపోతే ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ పెడతామని చెబుతున్న ప్రభుత్వం ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికుల జీతాల విషయంలో ఎందుకు శ్రద్ధ పెట్టడం లేదని అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ 21వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐ పిఎస్ సౌకర్యంతో పాటు ఇన్సూరెన్స్ రూ 10 లక్షలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్ కృష్ణ కుమారి, రమణ, మమతా, వరలక్ష్మి, పెద్ద రమణ, సెక్యూరిటీ గార్డ్స్ నాగరాజు, నరేంద్ర, పేషంట్ కేర్ సుల్తాన్, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## ములకలపల్లిలో ఘనంగా వీడుకోలు వేడుకలు





ములకలపల్లి, సూర్య (మేజర్న్యూస్)- మండలపరిధిలోని జగన్నాధపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు ఘనంగా నిర్వహించారు. ఈనెల 18 వ తేదీ నుండి పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానున్నందున 9 వ తరగతి విద్యార్థులు ఆల్ ది బెస్ట్ చెపుతూ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

## గంట అరుణ దశదిన కర్మలకు హాజరైన సిపిఐ నాయకులు



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన, గంట అరుణ గంత కొంతకాలం క్రితం అనారోగ్యంతో మరణించారు. గురువారం వారి దశదిన కర్మలకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు హాజరై చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అశ్వాపురం మండల సహాయ కార్యదర్శులు మేలాపురం సురేందర్ రెడ్డి, ఈనపల్లి పవన్ సాయి, అక్కనపల్లి నాగేంద్రబాబు, రెడ్డిబోయిన వెంకన్న,అశ్వాపురం భవన నిర్మాణ కార్మికుల గౌరవ అధ్యక్షులు ఎస్కే సలీం, మొండికుంట భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు సర్వ కృష్ణ,చింతల నరేష్, కత్తుల వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే పాయం

అశ్వాపురం,సూర్య (మేజర్న్యూస్) - మండల కేంద్రములోని రైతు వేదికలో తహసిల్దార్ స్వర్ణలత అధ్యక్షతన 30 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముత్తినేని సుజాత, ప్రజా ప్రతినిదులు, అధికారులు, ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా వరల్డ్ కిడ్నీ డే

**-హాజరైన ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్**




ఇల్లందు టౌన్, సూర్య (మేజర్న్యూస్ ) - వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం వరల్డ్ కిడ్నీ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య,మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూత్రపిండాల ప్రాధాన్యతను, సంరక్షణను తెలియజేసే ఉద్దేశ్యంతోనే యావత్ ప్రపంచం ప్రతి ఏటా వరల్డ్ కిడ్నీ డేను మార్చి రెండవ గురువారం జరుపుకుటుందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మన జీవనశైలి, ఆహారపు అలవాట్లలో కూడా పెను మార్పులు చోటు చేసుకున్నాయని, ఆరోగ్యం విషయంలో కూడా చాలా జాగ్రత్తగా ఉండకపోతే ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడవలసి ఉంటుందన్నారు. ఆరోగ్య సమస్యలలో మానవ శరీరం లో అతి ముఖ్యమైనవి మూత్రపిండాలని ముందుగా ప్రభావితమయ్యేవి కూడా మూత్రపిండాలేనన్నారు. శరీరంలోని వ్యర్థాలను, విష పదార్థాలను తొలగించేందుకు పనిచేసే మూత్రపిండాల పనితీరు మీదనే మన శరీర ఆరోగ్యం ఆధారపడి ఉంటుందన్నారు. మన మూత్రపిండాల ఆరోగ్యం దెబ్బతినడానికి ఎన్నో కారణాలున్నాయని, ముఖ్యంగా డయాబెటిస్, అధిక రక్తపోటు వంటి అనేక జీవనశైలి మార్పు వలన కలిగే వ్యాధులే మూత్రపిండాల పనితీరును ప్రభావితం చేస్తాయి అని అన్నారు. మూత్రపిండాల ఆరోగ్యం బాగుండాలంటే ఆహారంలో ఉప్పును చాలా వరకు తగ్గిస్తూనే నీటిని పుష్కలంగా తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు బన్సీలాల్, లెనిన్, ఏజీపీ సుధాకర్, కటకం దయాకర్ రావు, డయాలసిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో మంచినీటి సమస్య రాకుండా పకడ్బందీ చర్యలు

**-మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి.**

ఇల్లందు టౌన్, సూర్య(మేజర్న్యూస్)- వేసవిలో మంచినీటి సమస్య రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా దమ్మాలపాటి మాట్లాడుతూ పట్టణ ప్రజలకు వేసవికాలంలో నీటి సమస్య రాకుండా ఉండేందుకు ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య సూచనల మేరకు ముందస్తుగా పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. వేసవికాలంలో సైతం ప్రతిరోజు నీళ్లు ఇచ్చేందుకు కసరతులు ముమ్మరం చేశామన్నారు. పట్టణ ప్రజలు ఎవరూ కూడా నీటిని వృధా చేయొద్దని అవసరం మేరకు మాత్రమే నీటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఎక్కడ నీటి సమస్య వచ్చిన హెల్ప్ లైన్ నెంబర్ 9505987252 కు కాల్ చేసి సమస్యను తెలపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపాలిటీ డిఈ.నవీన్, మేనేజర్ అంకుల్ షావలి, ఏఈ కుమార్ స్వామి, కౌన్సిలర్లు వార రవి, అంకెపాక నవీన్ కుమార్, మొగిలి లక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మతిస్థిమితం లేని వ్యక్తిని అన్నం ఫౌండేషన్‌కి తరలింపు




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** మతిస్థిమితం లేని యువకుడిని అన్నం అనాధాశ్రమం తరలించారు. గత కొన్ని నెలలుగా మతిస్థిమితం కోల్పోయి బస్టాండుల్లో రోడ్ల తిరుగుతున్న యువకుడిని శ్రీ రాజ సాయి మందిరం బంజర వారి పిలుపుమేరకు అన్నం శ్రీనివాసరావు ఫౌండేషన్ అన్నం శ్రీనివాసరావు మతిస్థిమితం లేని యువకుడిని వి ఎం బంజర్ ఎస్సై కే వెంకటేష్ అనుమతితో ఖమ్మం ఆశ్రమానికి తరలించారు. ఈ కార్యక్రమంలో రాజ సాయి మందిరం చైర్మన్ జన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి, మిద్దె స్వామి, బలగాని మధు, సైకిల్ షాప్ సర్వారావు, శీను, టేకులపల్లి కోటి, చంటి, హమాలీ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ గారు స్వామి, కవి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నం ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు

### దళిత ఉద్యమ జేపీసీ నేతలు



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ (14) :** మాదిగ ,మాదిగ ఉప కులాలకు ప్రత్యేక సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని, తెలంగాణ క్యాబ్ నెట్ లో ఆమోదం తెలిపిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి కి ,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి , జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి , తుమ్మల నాగేశ్వరరావు కి దళిత ఉద్యమ జేపీసీ నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పాలన పేద ప్రజల పక్షపాతిగా ఉన్నదని ,దళిత బహుజన వర్గాలకు సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి వెళ్తున్నాయని , దళిత ఉద్యమ జేపీసీ నేతలు కొరకొప్పు రామారావు, ఎక్కిరాల రవికుమార్ తదితరులు అన్నారు. మంచి ప్రజా పాలన అందిస్తున్న రేవంత్ రెడ్డి పేద ప్రజల అభివృద్ధి నిమిత్తం మరెన్నో మంచి పథకాలు ప్రవేశపెట్టాలని, కోరుతూ, మాదిగ , మాదిగ ఉప కులాలకు ,మాల మాల కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంకా ఎన్నో మంచి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని, వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## తెలంగాణ ప్రభుత్వం మాల, మాదిగ,ఇతర కులాలకు 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం అభినందనీయం

*బిఆర్.అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు*

*లింగాల రవికుమార్ హర్షం*




**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ :** మార్చి 14 ఖమ్మం నగరం మాల, మాదిగ 16 ఉప కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం పట్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగాల మాట్లాడుతూ ఆయా కులాల్లో చైతన్యానికి వారి ఆర్థిక అభివృద్ధికి ఈ కార్పొరేషన్ లు ఉపయోగపడతాయని లింగాల రవికుమార్ అభిప్రాయపడ్డారు ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ ఇతర ఓసి కులాల్లో జనాభా ఆర్థిక ప్రాతిపదికన కార్పొరేషన్లకు నిధులు కేటాయిస్తే ఆయా కులాల్లోని పేదలు ఆర్థికంగా అభివృద్ధిని సాధిస్తారని లింగాల రవికుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు

# సైనిక్ స్కూల్ లో సీటు సాధించిన జోష్నిక

*అభినందనలు తెలిపిన గాయత్రి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు గునుకుల ఈశ్వరరావు*



**కల్లూరు మార్చి 14 (సూర్య న్యూస్):** 28 జనవరి 2024న సైనిక్ స్కూల్ లో 6వ తరగతి ప్రవేశానికి నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్ష ఫలితాలను ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ మార్చి 14 న విడుదల చేసింది. ఈ పరీక్ష ఫలితాల్లో సీనియర్ అధ్యాపకులు మాథ్స్ (గునుకుల) ఈశ్వరరావు సారధ్యంలో నిర్వహిస్తున్న శ్రీ గాయత్రి కోచింగ్ సెంటర్ విద్యార్థిని కటికి జోష్నిక దేవి 271/300 మార్కులతో , ఆల్ ఇండియా ర్యాంక్ 714 సాధించి సైనిక్ స్కూల్ కోరుకొండ, ఆంధ్ర ప్రదేశ్ నందు అర్హత సాధించింది. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సైనిక్ స్కూల్ ఫలితాల్లో అరుదైన ర్యాంకు సాధించటంతో కోచింగ్ సెంటర్ నిర్వాహకులు, కుటుంబ సభ్యులు, మండలంలోని ప్రముఖులు అభినందనలతో పాటు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన కటిక నరసింహారావు మౌనిక దంపతుల కుమార్తె జోష్నిక దేవి మండలంలోని శ్రీ గాయత్రి కోచింగ్ సెంటర్ నందు విద్యను అభ్యసించడంతో సీటు సాధించిందని తెలిపారు.మండలంలోని ప్రముఖ జర్నలిస్ట్ కాకిత రామారావు మనమరాలు జోష్నిక కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కోచింగ్ సెంటర్ నిర్వాహకులు గునుకుల ఈశ్వరరావు మాట్లాడుతూ తమ కోచింగ్ సెంటర్ నుండి 25 మంది విద్యార్థులు సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్ష రాశారని అందులో 17 మంది అర్హత సాధించారని తెలిపారు. 1:3 నిష్పత్తిలో ఐదుగురు కి సీట్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ధర్మసోత్ గోవర్ధన్ (207), కేలోత్ భవనీత్(198), ఖమ్మంపాటి ప్రణయ్ తేజ(193), కంచర్ల ఫిలిప్ వర్మ (188) ,భూక్య విగ్నేష్ (163)లకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గాయత్రి కోచింగ్ సెంటర్ పై నమ్మకంతో పిల్లలను పంపిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఉజ్వల భవిష్యత్తుకు పని చేస్తామని తెలియజేశారు.

## కాంగ్రెస్‌లోకి వలసల జోరు

**బండి వీరబాబు ఆధ్వర్యంలో పలు కుటుంబాలు చేరిక**



**కల్లూరు మార్చి 14(సూర్య న్యూస్):** మండల పరిధిలోని మర్లపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బండి వీరబాబు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సమక్షంలో సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పలు కుటుంబాలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ వారిని సాదరంగా ఆహ్వానించి ,కాంగ్రెస్ కండువా కప్పి అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని, బడుగు, బలహీన, వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే ఆరు గ్యారెంటీల హామీ ఆకర్షించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ పార్టీకి అండగా నిలబడి పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ కోసమే పని చేస్తున్న బండి వీరబాబును, ఆయన పనితీరును ప్రశంసించారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉంటే అభివృద్ధి జరుగుతుందని, ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండదండలుగా ఉండి కాంగ్రెస్ మేనిఫెస్టో లోని అంశాలను ప్రజలకు వివరించడంలో సహకరించాలని తెలిపారు. పార్టీని నమ్ముకుని వచ్చిన వారికి ఎప్పటికీ అండగా ఉంటామని తెలిపారు. మర్లపాడు గ్రామానికి చెందిన గర్నపూడి కన్నయ్య, నెలకుర్తి కృష్ణయ్య,గర్నపూడి కృపారావు, గర్నపూడి కృష్ణ, మోదుగు బోర్రయ్య, గర్నపూడి దావీదు, గర్నపూడి వెంకయ్య లతో పాటు మరి కొన్ని కుటుంబాలు చేరినట్లు తెలిపారు.

## తోపుడుబండి ఆధ్వర్యంలో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు

**కల్లూరు, మార్చి14(సూర్య న్యూస్):** మండల పరిధి పేరువంచ గ్రామ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థులకు గురువారం ఫేర్వెల్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న తోపుడుబండి సేవాసంస్థ డైరెక్టర్ సాధిక్ అలీ విద్యార్థులందరికీ చికెన్ భోజనం తో పాటు పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు, ఎక్సమ్ ప్యాడ్స్, వాటర్ బాటిల్స్, జామెట్రీ బాక్స్ లను బహుకరించి టెన్త్ పబ్లిక్ పరీక్షలుబాగా వ్రాయాలని ఆశీర్వదించారు.అనంతరం తోపుడుబండి మహిళా విభాగం ఇంచార్జ్ ఆదిలక్ష్మి పాఠశాల ఉపాధ్యాయులు పబ్లిక్ పరీక్షల నిమిత్తం విద్యార్థులకు విలువైన సూచనలు చేసినారు. ఇదే పాఠశాలలో గతంలో గ్రేడ్ 1 హిందీ ఉపాధ్యాయురాలిగా పనిచేసిన జానపాటి దేవకరుణ జ్ఞాపకార్థం వారి భర్త దేవసహాయం 15,000 రూపాయల విలువ గల జిరాక్స్ మిషన్ కొనుటకు ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ రావు



కి అందించారు. పూర్వ విద్యార్థి రామకృష్ణ మిత్ర బృందం వారు కూడా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి బహుకరించారు. ఆంగ్ల ఉపాధ్యాయురాలు దిగుమర్తి శిరీష ఆధ్వర్యంలో విద్యారులు చేసిన జానపద నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు మౌలానీ, సోమేశ్వరరావు, శ్రీనివాసరావు, సుజాత, రామా నాయక్, మధుశ్రీ, సాగర్, ఆఫీస్ సబర్డినేట్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండలం లోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం ను అందించారు. మండలం లోని గువ్వలగూడెం, కోనాయిగూడెం, ఆచార్లగూడెం, కోర్లట్లగూడెం తదితర గ్రామాలలో బాధితుల కుటుంబాలను పరామర్శించారు.మృతుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.పొంగులేటి అందించిన సహాయం ను పార్టీ నాయకులు అందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, డి.శ్రీనివాసరెడ్డి, నెల్లూరి భద్రయ్య,వెన్నపూసల సీతారాములు, వెంకన్న, బొందయ్య, బచ్చలకూరి నాగరాజు,వివిధ పంచాయితీల ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్,పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ బెస్ట్ ఫౌండేషన్‌లో మాక్ పార్లమెంట్






**మధిర :సూర్య (మేజర్ న్యూస్) :** మధిర నారాయణ బెస్ట్ ఫౌండేషన్ పాఠశాలలో గురువారం మాక్ పార్లమెంట్ నిర్వహించారు. విద్యార్థులు రాజకీయ పరిభాష, వాక్చాతుర్యంతో సభికులను అబ్బురపర్చారు. తమ ప్రాంతాల్లోని ప్రజా సమస్యల ప్రస్తావన, వాటికి సమాధానాలు, పరిష్కారాలు చూపడం, సభలో వారు వ్యవహరించిన తీరు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఔరా..! అనిపించింది. ప్రజాస్వామ్య దేశాల్లో అతిపెద్దది భారత పార్లమెంటరీ వ్యవస్థ. కానీ, దేశంలో చాలా మందికి పార్లమెంట్ తీరుతెన్నులపై అవగాహనే లేదనడం అతిశయోక్తి కాదు. చరిత్ర, రాజనీతి పౌరశాస్త్రం, సైన్స్ వంటి అంశాలకు ప్రాధాన్యత తగ్గిస్తూ, వాటి స్థానాల్లో మూఢత్వాన్ని పెంచే పురాణాలు, సమాజ పరిణామ క్రమాన్ని విస్మరింపజేసే పాఠ్యాంశాలు రుద్దుతున్న క్రమంలో విద్యార్థులకు పార్లమెంట్ అంటేనే తెలియని పరిస్థితి దాపురించింది. ఇటువంటి పరిస్థితుల్లో విద్యార్థిదశలోనే పార్లమెంట్‌పైనా అవగాహన కల్పించాలని నారాయణ బెస్ట్ ఫౌండేషన్ పాఠశాల యాజమాన్యం సంకల్పించింది. పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ మాక్ పార్లమెంట్‌లో పాల్గొన్న విద్యార్థులంతా అచ్చంగా రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి,ఎంపీలు, కేంద్ర మంత్రుల పాత్రధారణలో పలు అంశాలపై చర్చలు, సంభాషణలతో ఆలోచింపజేశారు. ప్రజాసమస్యపై ఎంపీలు అడిగిన ప్రశ్నలకు సభాపతి ఆదేశాల మేరకు సంబంధిత మంత్రులు సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతిగా... ఉమా విగ్నేశ్వరి ఉపరాష్ట్రపతిగా ...సాయి కిరణ్

**ప్రధానమంత్రిగా... సాక్షిత్**

**ఆర్థిక శాఖామంత్రిగా.... మోక్షిత**

**అపోజిషన్ పార్టీ లీడర్ గా ఉదయ్ కిరణ్**

హెూం మినిస్టర్.... సాయి కృష్ణ పాత్రను పోషించారు. కార్యక్రమంలో విద్యార్థులంతా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ భువనగిరి నారాయణరావు మాట్లాడుతూ చట్టసభలు, రాజకీయాలపట్ల అవగాహన, రాజ్యాంగం హక్కులు, విలువలు, విశిష్టిత విద్యార్థి దశనుంచే తెలియజేయాలన్న లక్ష్యంతో మాక్ పార్లమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పల్లెలు అభివృద్ధి సాధ్యమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ అన్నారు. మండలం లోని గువ్వలగూడెం లో రూ. 2.50 లక్షలతో నిర్మించనున్న తాగునీటి పైపులైన్ ఏర్పాటు కు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామంలోని దళిత కాలనీలో ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతున్న గతంలో పాలకులకు పలుమార్లు చెప్పిన పట్టించుకోలేదని అన్నారు. నాలుగేళ్ల గా దళితులు తాగు నీటి కోసం అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లిన మరుక్షణమే నిధులు మంజూరు చేయించారని అన్నారు. దళితులు మంత్రి కి రుణపడి ఉంటారని అన్నారు. పాలేరులో ఇకనుంచి మంత్రి అభివృద్ధిని పరుగులు పెట్టించనున్నారని అన్నారు. సమస్యల పరిష్కారం దిశగా మంత్రి పాలేరు పై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వంగూరి ఉష,గ్రామ పెద్దలు ఈశ్వర ప్రగడ రంగారావు, మాజీ సర్పంచ్ లిక్కి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయి అవార్డును అందుకున్న కవి చిలకబత్తిని వీరబాబు

**శాలువా కప్పి సన్మానించిన పలువురు శ్రేయోభిలాషులు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని అనాసాగారం గ్రామ మాజీ సర్పంచ్,ప్రముఖ కవి చిలకబత్తిని వీరబాబు కు అంతర్జాతీయ స్థాయి అవార్డు ను అందుకున్నారు. ఆర్.కె.ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైద్రాబాద్ లో ఏర్పాటు చేసిన కవి సమ్మేళనం లో కవి వీరబాబు తన ప్రతిభ ను చూపారు. దీంతో అంతర్జాతీయ అబ్దుల్కలాం అవార్డు ను అందించారు. గురువారం తన స్వగృహం లో పలువురు కవి వీరబాబు ను పలువురు శ్రేయోభిలాషులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రముఖల సమక్షంలో అవార్డు ను అందుకోవటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. త్వరలోనే తాను రచించిన కవిత్వాల పుస్తకం ను విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

# రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలి

**బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి**



**మధిర :సూర్య (మేజర్ న్యూస్) :** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రమాణ స్వీకారం రోజే రైతులకు రెండు లక్షల వ్యవసాయ రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి ఆ దిశగా కార్యాచరణ ప్రారంభించకపోవడం తెలంగాణ రైతాంగాన్ని మోసం చేయడమేనని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. మధిర మండల పర్యటనలో భాగంగా గురువారం మధిర అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడిన శ్రీధర్ రెడ్డి అధికారంలోకి రావడానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తావని నమ్మబలికి తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని రైతు భరోసా దేవుడెరుగు ఇంతవరకు రైతుల ఖాతాల్లో రైతు బంధు పైసలే రాలేదని ఆయన ఆరోపించారు. వెంటనే ముఖ్యమంత్రి స్పందించి రైతు రుణమాఫీ హామీ కార్యాచరణ ప్రారంభించక పోతే రానున్న పార్లమెంటు ఎన్నికల్లో రైతులు తగు రీతిలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు బీజేపీ జిల్లా కార్యదర్శి, చిలువేరు సాంబశివరావు జిల్లా అధికారప్రతినిధి, రామిశెట్టి నాగేశ్వరావు పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్ మండల అధ్యక్షులు, గుండా చంద్రశేఖర్ రెడ్డి జిల్లా యువమోర్చ అధ్యక్షులు ఉపేంద్ర జిల్లా కార్యవర్గ సభ్యులు, కుంచం కృష్ణారావు యువమోర్చ జిల్లా కార్యదర్శి, నాగభూషణం పట్టణ ప్రధాన కార్యదర్శి బియ్యవరపు రామకృష్ణ దళిత మోర్చా అధ్యక్షులు రవీందర్, రమేష్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు,

# సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన ఆర్యవైశ్యులు

**ముఖ్యఅధితిగా పసుమర్తి**



**కల్లూరు, మార్చి14(సూర్య న్యూస్):** కల్లూరు సిహెచ్ఎన్ఆర్ ఆర్యవైశ్య కళ్యాణ మండపము నందు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్యులను గుర్తించి వారి అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయటం జరిగిందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల కమిటీ అధ్యక్షులు, అనుమో లు శ్రీనివాసరావు, పట్టణ కమిటీ అధ్యక్షులు చలవవాది నగేష్, కళ్యాణ మండపం అధ్యక్షులు సంక సీతా రాంబాబు, చారు గుండ్ల అచ్యుత రావు, కొప్పురావూరి అంజయ్య,పసుమర్తి రాంబాబు, పసుమర్తి హనుమంతరావు, గుర్రం పూర్ణయ్య, గంధం భాస్కరరావు, దోసపాటి కృష్ణార్జునురావు,గుర్రం శ్రీనివాసరావు, ఆర్యవైశ్య పెద్దలు తరితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్రాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** గ్రామ సమగ్రాభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. టి ఎల్ పేట, బిఆర్ పురం, కోదండరాంపురం తండా ల్లో సీసీ రోడ్ల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ప్రజలకు విద్య,వైద్యం, త్రాగునీరు, సాగునీరు తదితర రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ పాశం శ్రీనివాసరావు, తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఎండిఓ రమేష్, ఎంపీఓ జీవి సత్యనారాయణ, నాయకులు వేముల కృష్ణ ప్రసాద్, దొబ్బల సౌజన్య, కొప్పుల ప్రభావతి రెడ్డి, కరణం ప్రసాద్, మేడ ధర్మారావు, మలో త్ నరసింహారావు, ఆనంద్ ప్రసాద్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అంగన్వాడీ టీచర్‌గా అరుణకుమారి



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** ఏన్కూర్ అంగన్వాడి 4 కేంద్రంలో అంగన్వాడి టీచర్ గా పని చేస్తున్న అరుణ కుమారి రాష్ట్రస్థాయిలో ఉత్తమ అంగన్వాడీ టీచర్ గా ఎంపికయ్యారు. అరుణ కుమారి గత 30 సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తూ బి సి ఓ గా డ్యూటీ చేస్తూ ఫ్రీ స్కూల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రస్థాయి ఉత్తమ అంగన్వాడి టీచర్ గా అరుణ కుమారిని ఎంపిక చేశారు. రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ కమిషనర్ నిర్మల కాంతి వెస్లీ చేతుల మీదగా అరుణ కుమారి అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ దయామని పాల్గొన్నారు.

## సిసి రోడ్డుకు శంకుస్థాపన

*ఖాజీపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దారా బాలరాజు*



**మధిర :సూర్య (మేజర్ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క చొరవతో విడుదలైన ఆరు లక్షల రూపాయలు నిధులతో మండలం పరిధిలోని ఖాజీపురం గ్రామంలో గురువారం అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి ఖాజీపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దారా బాలరాజు ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి ఖాజీపురం గ్రామ శాఖ అధ్యక్షుడు కరీముల్లా మైనార్టీ నాయకులు యండి ఫయాజ్, కమాల్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిత్రా ఉద్దండయ్య మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ నందు మహా రక్తదాన శిబిరం






**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ :** మార్చి 14 ఖమ్మం నగరం గాయత్రీ డిగ్రీ కళాశాల, ఖమ్మం లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ చే ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యం లో మహా రక్త దాన శిబిరం నిర్వహించబడింది. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సునీల్ కుమార్, డా.సందీప్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ గవర్నమెంట్ హాస్పిటల్, ఖమ్మం, ఎన్ఎస్ఎస్ జిల్లా అధికారి ఎన్.శ్రీనివాసరావు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎస్.జయప్రద ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, కళాశాల అధ్యాపకులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు. డా. సందీప్ మాట్లాడుతూ రక్త దానం మహా దానం అని రక్తం ఇవ్వడం వల్ల కొత్త రక్తం రావడమే కాకుండా ఆరోగ్య వంతులుగా ఉంటారు అని చెప్పారు ఈకార్యక్రమంలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థినులు పాల్గొని రక్తదానం చేయడం గమనార్హం

## ప్రజా సేవకై ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా









**సిసి రోడ్లు బిటి రోడ్ల శంకుస్థాపన ప్రారంభం**

**ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం**

**ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** మీ ఆడ పడుచుగా భావించి ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించినందుకు రుణం తీర్చుకుంటానని ప్రజా సమస్యలపై నేరుగా తన వద్దకు వచ్చి తెలుపవచ్చుని ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం పెనుబల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, శంకుస్థాపనలు చేశారు. రూ.4.5 కోట్ల నిధులతో టేకులపల్లి నుండి కొర్ల గూడెంకు బీటీ రోడ్డు శంకుస్థాపన చేశారు. కొండ్రుపాడు గ్రామంలో రూ.15 లక్షలు, కుప్పెనకుంట్లలో రూ.10 లక్షలు, పాత కుప్పెనకుంట్లలో రూ.15లక్షలు, తుమ్మలపల్లి లో రూ.5 లక్షల నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 90 రోజుల్లోనే ఇచ్చిన మాట ప్రకారం మండలంలో అనేక అభివృద్ధి పనులను ప్రారంభించి పూర్తి చేసి మాట నిలబెట్టుకున్నామని అన్నారు. పొంగులేటి, బట్టి, తుమ్మల మంత్రుల సహకారాలతో నియోజవర్గ అభివృద్ధిలో ముందుకు పోవడం జరుగుతుందని వారికి నియోజకవర్గం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. గ్యారెంటీలో ఇప్పటికే ఐదు గ్యారంటీలు అమలు చేశామని అన్నారు. తనను ఆదరించి అఖండ మెజార్టీతో గెలిపించిన పెనుబల్లి మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే రాగమయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, ఎంపీ ఓ వాల్మీకి కిషోర్, జెఇ రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సోమరాజు సీతారామారావు, మాజీ ఆత్మ చైర్మన్ నున్నా రామకృష్ణ, కీసర శ్రీనివాస్ రెడ్డి, బుక్క కృష్ణవేణి, శీలం వెంకటేశ్వర్ రెడ్డి, పంది వెంకటేశ్వరరావు, మాలోత్ రాధాకృష్ణ, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, గద్దె శ్రీను, రామకృష్ణారెడ్డి, పసుమర్తి విశ్వనాథ్, కావిటి సత్యనారాయణ, ఈడ కమలాకర్ రావు, బొర్రా కోటేశ్వరరావు, మోరంపూడి బాబురావు, పిల్లి నవజీవన్, బల్లి కాసులు, కర్రి కమలాకర్, కావిటి శ్రీను, మేక తొట్టి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ కుమార్, గోగినేని రమేష్, వంగా ఝాన్సీనిరంజన్, మిట్టపల్లి నితిన్ గాంధీ, గోదా చెన్నారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా వీడ్కోలు వేడుక



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** ఏనుకూరులోని బాలికోన్నత పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ బాదావత్ రవి హాజరై మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. బాల్యవివాహాలు ఎక్కడ జరుగుతున్న భయపడ కుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో బాలికలు చేసిన జానపద, సినిమాపాటల డ్యాన్సులకు విద్యార్థులు చప్పట్లు కొడుతూ కేరింతలతో సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లు కే పాండు రంగయ్య, సైదయ్య,ఉపాధ్యాయులు చంద్రిక, సుభాషిని, సత్యవతి, నిర్మల, లతా, అన్నపూర్ణ, అనిత, రాఘవరావు, శ్రీధర్ ,కస్తూరి,సుజాత,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## వైశ్య కార్పొరేషన్ చేసినందుకు రుణపడి ఉంటాం

*సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన*

*వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి*

*ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసవి క్లబ్,వర్తక సంఘం బాధ్యులు*



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :**ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్, నేలకొండపల్లి వర్తక సంఘం అధ్యక్షులు రేగూరి హనుమంతరావు వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి,శాలువా కప్పి,కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేసిన కొరట్లగూడెం ఎంపిటీసీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు రేగూరి వాసవి,నేలకొండపల్లి ఎంపిటీసీ దోసపాటి కల్పన. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని వెల్లడించారు. అనంతరం ఇంటర్నేషనల్ వైస్ చైర్మన్,ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసవి క్లబ్స్,వర్తక సంఘం సభ్యులు తరపున సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనకు రుణపడి ఉంటామని వెల్లడించారు. ఆర్యవైశ్యుల సమస్యలు పరిష్కారం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషమని చెప్పారు. ముఖ్యమంత్రి గారిని కలవడానికి కృషి చేసిన టిపిసిసి అధికార ప్రతినిధి కల్వ సుజాత గారికి ప్రత్యేక ధన్యవాదములు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోసపాటి చంద్రశేఖర్,వాసవి క్లబ్ వనిత భక్త రామదాసు అధ్యక్షురాలు పరిమళ, సీనియర్ సెక్రటరీ కొత్త అరుణ తదితరులు ఉన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ సరళిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విపి గౌతమ్







**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఇంటర్ మీడియట్ పరీక్షల నిర్వహణ సరళిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరం శాంతి నగర్ జూనియర్ కాలేజీ ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన, ప్రహరీ గోడ భద్రత అంశాలను ఆయన పరిశీలించారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, ఎండల దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీఫ్ సూపరింటెండెంట్ తో సహా ఇన్విజిలేటర్లు, పరీక్షా నిర్వహణ విధులకు కేటాయించిన ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి, లోనికి అనుమతించాలని, సెల్ ఫోన్ ను అనుమతించకూడదని కలెక్టర్ భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ , అధికారులు తదితరులు ఉన్నారు.

## అంతరాష్ట్ర సరిహద్దు పోలీసు అధికారుల సమన్వయ సమావేశం

**రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ముందస్తు ప్రణాళిక..**

**సమావేశంలో రాష్ట్ర సరిహద్దు జిల్లాల పోలీస్ అధికారులు, నిఘా వర్గాలు**




**ఖమ్మం సూర్య బ్యూరో :** రానున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేందుకు ఇరు రాష్ట్రాల పోలీసులు సమిష్టి కృషితో ముందుకు వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలంగాణ,ఆంధ్రరాష్ట్ర సరిహద్దు జిల్లాల పోలీస్ అధికారులు తెలిపారు. రాష్ట్ర సరిహద్దు పోలీసుల మధ్య భద్రతా ఏర్పాట్లపై మైలవరం ఏసీపీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మైలవరం ఏసీపీ యస్. మురళీ మోహన్, నందిగామ ఏసీపీ డా,బి. కిరణ్ కుమార్, ఎస్బీ ఏసీపీ పార్ధసారధి (కృష్ణ జిల్లా) ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, కల్లూరు ఏసీపీ రఘు, వైరా ఏసీపీ రహెమాన్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ ప్రసన్న కుమార్, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర సరిహద్దు జిల్లాలుగా ఉన్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ఇరు రాష్ట్రాల సమన్వయంగా పని చేసి, సరిహద్దుల వద్ద పటిష్టమైన భద్రత చర్యలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మద్యం,నగదు.నియంత్రణ పై చేపట్టాల్సిన చర్యలపై పోలీసు అధికారులు చర్చించారు.ప్రధానంగా అంతరాష్ట్ర, అంతర్ జిల్లా పోలీస్ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో 24/7 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. సరిహద్దులో పటిష్ట నిఘా పెట్టడంతో పాటు మద్యం, నగదు సరఫరాపై నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నియంత్రణకు ఇరు రాష్ట్రల పోలీసులు పరస్పరం సమాచార మార్పిడితో కట్టడి చేయాలని అధికారులు నిర్ణయించారు. ఎన్నికల నియమావళి పరిరక్షణే ధ్యేయంగా సరిహద్దు పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నాన్ బెయిలబుల్ వారెంట్ విషయంలో ఇరు జిల్లాల, రాష్ట్రాల అధికారులు సహకరించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. పాత దొంగలు, నేరస్తుల సంచారం కట్టడి, ఇంటలిజెన్స్ సమాచారం పంచుకోవడం తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. గతంలో అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని, వారిని నియంత్రించడానికి ప్రణాళిక రూపొందించాలన్నారు. సరిహద్దులో హైవే పెట్రోలింగ్, మొబైల్ పెట్రోలింగ్ పెంచాలని, పోలీస్ అధికారులు వాట్సప్ గ్రూప్‌లను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలన్నారు. ఇరు రాష్ట్రాల పోలీసులు పరస్పర సహాయ సహకారాలు అందించుకుంటూ ఎన్నికలు సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా సరహద్దుల్లో ఉన్న సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా చెక్ పోస్టులను సంబంధిత అధికారులు ఏర్పాటు చేసుకొని నిరంతరాయంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు.



## అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలచే ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతుల ఏర్పాటు

**వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**





**ఖమ్మం, (సూర్య బ్యూరో):** అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌళిక వసతులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలని సి.ఎస్. కలెక్టర్లను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో మహిళా సంఘం నాయకురాలు అధ్యక్షురాలిగా, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మెంబర్ కన్వీనర్ గా ఉంటారని అన్నారు. గ్రామంలో 2, 3 మహిళా సంఘాలు ఉంటే పాఠశాలకు దగ్గరగా ఉన్న మహిళా సంఘానికి మొదటి సంవత్సరం అవకాశం కల్పించాలని, కమిటీ అధ్యక్షులు, మెంబర్ కన్వీనర్ కలిసి పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లుల కమిటీ సభ్యులుగా ఎంపిక చేస్తారని, రెండు సంవత్సరాల పాటు పాఠశాల నిర్వహణ కమిటీ ఉంటుందని, అమ్మ పాఠశాల నిర్వహణ కమిటీకి ప్రత్యేక బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని సిఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫామ్ కుట్టే బాధ్యతను సైతం స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించామని, జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాంలో కుట్టే సామర్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ అందించాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకురావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌళిక వసతులు అమ్మ పాఠశాల కమిటీల ద్వారా జూన్ 10 వరకు కల్పించాలని సిఎస్ తెలిపారు. యూ.డి.ఐ.ఎస్.ఈ 2023 డేటా ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులను గుర్తించి కలెక్టర్లు వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేసి, జిల్లా సమాఖ్య కు అప్పగించాలని అన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ అధికారులను మండలాల వారీగా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలుగా కలెక్టర్ నియమించాలని, సదరు ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలను జిల్లా సమాఖ్య కు కలెక్టర్ కు సమర్పించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 25 వేల రూపాయల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించవచ్చని, మిగిలిన పనులు జిల్లా సమాఖ్య కు కేటాయించాల్సి ఉంటుందని, డిఎంఎఫ్టి, ప్రత్యేక అభివృద్ధి నిధులు, నరేగా నిధులను వినియోగించుకొని పాఠశాలలో మౌళిక వసతులు చేపట్టాలని అన్నారు. పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయల వరకు ఎంపీడీవో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని, లక్షకు పైగా పనులకు ఎంబుక్ లను పరిశీలించి జిల్లా కలెక్టర్ చెల్లింపులు చేస్తారని, అవసరమైన నిధులు కలెక్టర్ వద్ద అందుబాటులో ఉంచుతామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్,ఏ.డి. మైన్స్ సంజయ్ కుమార్, పి.ఆర్. ఇ.ఇ. వెంకటరెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా ఏలూరి శ్రీనివాసరావు

**శుభాకాంక్షలు తెలిపిన టీజీవో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ, మోదుగు వేలాద్రి**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఎక్కడినుండి అయితే బదిలీ చేశారో అక్కడికే వచ్చి ఎస్సి కార్పొరేషన్ ఈడీగా బాధ్యతలు చేపట్టిన టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు కు గురువారం ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ, మోదుగు వేలాద్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా ఖమ్మంలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఏలూరి శ్రీనివాసరావును బదిలీ వేటుతో బలవంతంగా బయటకు పంపించారని, మరలా అదే స్థానంలో ఖమ్మంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా ఏలూరి శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ రమేష్, వల్లోజీ శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ వెంటపల్లి సత్యనారాయణ, ప్రసన్న కుమార్ మెడికల్ డిపార్ట్మెంట్ ఏవో శ్రీనివాసరావు, కృష్ణకుమారి, విజయ్ కుమార్, సాగర్, శారద, గోపి, బట్టు వెంకన్న, సాయికుమార్ తదితర గెజిటెడ్ అధికారులందరూ పాల్గొని ఏలూరి శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. టిఎన్జీవోస్ జిల్లా నాయకులు కొణిదల శ్రీనివాసరావు, గుంటుపల్లి శ్రీనివాసరావు, పొట్టపింజర రామయ్య, బాలకృష్ణ, దుర్గాప్రసాద్, ఆయుష్ డిపార్ట్మెంట్ రాష్ట్ర బాధ్యులు సగ్గుర్తి ప్రకాష్, రవిచంద్ర, తాళ్లూరి శ్రీకాంత్, కోణార్, జయపాల్, రుక్మారావు, చంద్రశేఖర్, శ్రీధర్, సింగ్, వినయ్ కుమార్, ప్రసన్న కుమార్, ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది హనుమంతరావు, ఐసిడిఎస్ ఉద్యోగిని ఉద్యోగులు, ఐకెపి ఉద్యోగిని ఉద్యోగులు, జిల్లా పరిషత్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ రాజేష్, మీరా సాహెబ్, ప్రభుత్వ డ్రైవర్ల సంఘం నాయకులు ఔట్సోర్సింగ్ సంఘ నాయకులు వినోద్, శేషు, సంఘ సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## సత్వరమే స్పందించండి.. ప్రాణాపాస్థితిలో ఉన్న విలేకరిని ఆదుకోండి



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)– మండలానికి చెందిన పీపుల్స్ డైరీ పాత్రికేయుడు మందపాటి జగన్నాథరాజు లివర్ సంబంధిత వ్యాధితో ఇబ్బంది పడుతున్నాడని మణుగూరు ప్రెస్ క్లబ్ సభ్యులు గురువారం తెలిపారు. ప్రస్తుతం భద్రాచలంలో నిక్ కిమ్స్ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్నాడని, మిత్రుల సహకారంతో ఇప్పటివరకు రూ 30 వేల ఆర్థిక సాయం అందినప్పటికీ మిగతా వైద్యానికి.ఇతని ప్రాణాన్ని కాపాడేందుకు ఆర్థిక సాయం అవసరమై ఉన్నదని తెలిపారు. కావున మణుగూరు పట్టణ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సీనియర్ జర్నలిస్ట్ వైద్య సేవలకు మీ వంతు ఆర్థికసహాయ సహకారాలను అందించాల్సిందిగా విజ్ఞప్తి చేసారు. ఆర్థిక సాయం అందించాల్సిన వారు సెల్ నెంబర్ 9866255252 ఫోన్ పే గూగుల్ పే లేదా ఈ నెంబర్ ను సంప్రదించి ఆర్థిక సాయం అందించాల్సిందిగా విజ్ఞప్తి చేసారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలు

**– ప్రత్యేక పూజ కార్యక్రమలు నిర్వహించిన ఎమ్మెల్యే పాయం**



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని పీవీ కాలనీలో శ్రీశ్రీ అభయాంజనేయ విశ్వక్సేన సమితి, శ్రీశ్రీ పద్మావతి అండాల్ సమేత శ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి 9వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవ వేడుకలు జరుగుతున్నాయి.ఈ వేడుకల్లో ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు సతీసమేతంగా పాల్గోని ప్రత్యేక పూజ కార్యక్రమలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాలరీస్ వర్కర్ ట్రేడ్ యూనియన్ శిక్షణా తరగతులు




మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)– మణుగూర్తులోని సింగరేణి పివికాలనిలో బ్రాంచ్ కార్యదర్శి రాంగోపాల్ ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ వర్కర్ ట్రేడ్ యూనియన్ శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ శిక్షణ తరగతుల్లో రాష్ట్ర నాయకులు రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్, అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ కె రాజ్ కుమార్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల.రంగయ్య, చీఫ్ అడ్వైజర్ జి. శేషయ్య , మల్లికార్జునరావు,తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే పాయం



అశ్వాపురం ,సూర్య (మేజర్ న్యూస్) – పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వరమని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలపరిధిలోని తహసీల్దార్ కార్యాలయంలో నీరు పేద కుటుంబాలకు,చెందిన ఆడపడుచులకు మంజూరైన కల్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ కార్యక్రమంలోఅశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న పీఓకు కేఓసి లో సన్మానం



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి ఇల్లందు ఏరియా కోయగూడెం ప్రాజెక్టు ఆఫీస్‌లో ఐఎన్టీయూసి పిట్ సెక్రెటరీ రాకం అశోక్ కుమార్ ఆధ్వర్యంలో బదిలీపై సత్తుపల్లికి వెళుతున్న కోయగూడెం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్వీఆర్ ప్రహ్లాద్‌ను ఘనంగా సన్మానించారు. కోయగూడెం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆఫీసర్గా బాధ్యతలు స్వీకరించిన వీ.శ్రీనివాస రావుకు స్వాగతం పలుకుతూ ఆయనను కూడా నాయకులూ కోయగూడెం పిట్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసి స్వాగతం పలికారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఇల్లందు ఏరియాకి గుండెకాయ అయినటువంటి కోయగూడెం ఓసి ప్రొడక్షన్, ప్రొడక్టివిటీ, సేఫ్టీలో ప్రథమ స్థానంలో ఉండే విధంగా కోయగూడెం లో పనిచేస్తున్నటువంటి అధికారులను, సూపర్వైజర్లను, కార్మికులను ముందుకు నడిచే విధంగా ప్రోత్సహించిన కేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్‌కు అభినందనలు తెలిపారు. ఇల్లందు ఏరియాలో 108 శాతం బొగ్గు ఉత్పత్తిని లక్ష్యాన్ని నెలరోజుల ముందే చేరుకోవటంచాలా సంతోషకరమైన విషయమని, దీనికోసం శ్రమించిన కోయగూడెం ఉద్యోగస్తులు అందరికీ పేరుపేరునా శుభాకాంక్షలు తెలిపారు.రాబోయే రోజుల్లో కూడా అలాగే కంటిన్యూ అయ్యే విధంగా చూడాలని ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్‌ని కోరుతూ కేఓసి త్రీ కూడా సింగరేణి సంస్థకే వచ్చే విధంగా ప్రయత్నాలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గని మేనేజర్ సౌరబ్ సుమన్, సేఫ్టీ ఆఫీసర్ సత్యనారాయణ రాజు,సిఎంఓ వైస్ ప్రెసిడెంట్ మధుసూదన్, ఎస్టీ లైసెన్ ఆఫీసర్ ఉండేటి బ్రహ్మం, బ్రాంచ్ సెక్రటరీ భూక్య నాగేశ్వరరావు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ రామారావు, సెంట్రల్ కమిటీ సభ్యులు సురేష్, అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ రాములు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, సేఫ్టీ కమిటీ సభ్యులు, మైన్స్ కమిటీ సభ్యులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – మండలంలోని తొమ్మిదవ మైలు తండా, దాసుతండ గ్రామపంచాయతీలలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఆయా ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. రెండు పంచాయతీలలో 84 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విదంగా తన వంతుగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే పథకం ద్వారా మరిన్ని సదుపాయాలు పొందుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగ భవాని, ఎంపీడీవో రవీంద్రరావు, ఆర్ ఐ రత్తయ్య, నాయకులు కోరం సురేందర్, మోకాళ్ళ పోషాలు, బానోత్ బద్రు, బుజ్జి, మూడు సంజయ్, ఇస్లావత్ రెడ్యానాయక్, బానోత్ రవి, భూక్య సర్దార్, పంచాయతీ కార్యదర్శులు , లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అరుణ దశ దిన కర్మలకు హాజరైన పూర్వ విద్యార్థులు



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్) – మండలం సీతారామపురం గ్రామానికి చెంది గంటా అరుణ దశ దిన కర్మలకు మండలానికి చెందిన పూర్వ విద్యార్థులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోస పాటి పిచ్చేశ్వర రావు, ఓరుగంటి రమేష్, కొర్లకుంట రాంబాబు, కేవి రావు,రామ మూర్తి, శ్రీనివాసరావు, ఎన్ శ్రీనివాసరావు, పుల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, ముత్తారెడ్డి, టి వాణి, కోటేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలకు హాజరైన ఎమ్మెల్యేపాయం



అశ్వాపురం,సూర్య (మేజర్న్యూస్) – మండలం సీతారాంపురం గ్రామంలో గంట అరుణ దశదిన కర్మలకు నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరై ఆమె చిత్రపటానికి పూలువేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ శ్రేణులు,కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## పుట్ పాత్ ఆక్రమణలు తొలగించండి

**– పుట్ పాత్ ఆక్రమణలతో ప్రమాదాల పాలవుతున్న పాదచారులు**

**– సామాజిక కార్యకర్త కర్నె రవి**

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్) –మున్సిపాలిటీ ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న పుట్ పాత్ లను ఆక్రమించి, వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ కమీషనర్ ను, మణుగూరు సామాజిక కార్యకర్త కర్నె రవి కోరారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ పాదచార్లు నడవడానికి ఇబ్బందులు పడుతున్నారని, పుట్ పాత్ ఆక్రమణలతో వేలాది మంది ప్రజలు రోడ్లపైనే నడుస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. మణుగూరు మున్సిపాలిటీ కార్యాలయం వారు పుట్ పాత్ కి కూడా షాప్ యాజమానుల పన్నులు కడుతున్నారు అని షాప్ యాజమానుల చెప్పారు అధికారులు ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, సత్వరమే ఆక్రమణలు తొలగించాలని విజ్ఞప్తి చేసారు.



# సమ్మక్క సారక్క ఫంక్షన్ హాల్ లో ఐటిడిఏ ప్రోగ్రామ్స్ కు ప్రాధాన్యత కల్పించాలి

**-భద్రాచలం ఐటిడిఏ ఏపీవో డేవిడ్ రాజ్**



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం ఐటీడీఏ గిరిజన భవనం , సమ్మక్క సారక్క ఫంక్షన్ హాల్ ను సంవత్సరానికి టెండర్ ప్రక్రియలో వేలంపాట ద్వారా గిరిజనులకు లీజుకు ఇవ్వడం జరిగిందని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. గురువారం ఐటిడిఏ సమావేశం మందిరంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ ఆదేశాల మేరకు గిరిజన భవనం, సమ్మక-సారక్క ఫంక్షన్ హాల్ లీజుకు తీసుకోవడానికి 11 మంది దరఖాస్తు చేసుకోగా దానికి సంబంధించిన షరతులకులోబడి గిరిజన భవనం , సమ్మక సారక్క ఫంక్షన్ హాల్ గాని ముందుగా ఏ కార్యం చేసిన గిరిజనులకే ప్రాముఖ్యత ఇవ్వాలని, అలాగే ఐటీడీఏకు సంబంధించిన ప్రోగ్రామ్స్ ఏమైనా ఉంటే తప్పనిసరిగా ఐటిడిఏకే మొదటి ప్రాముఖ్యత ఇవ్వాలని, పెళ్లిళ్లు కానీ ఇతర ప్రభుత్వ సమావేశాలు గాని నిర్వహణకు ప్రోగ్రాం కి రూ 10వేలు అద్దె చొప్పున వసూలు చేయాలని, అలాగే కరెంటు, మెయిన్టెనెన్స్ చార్జెస్ అన్ని లీజుకు తీసుకున్న వారే భరించాలన్నారు. వీటి నిర్వహణ విషయంలో ఏమైనా ఫిర్యాదులు వస్తే రద్దు చేసే అధికారం ప్రాజెక్ట్ అధికారికి ఉందని, గిరిజన భవనానికి సంవత్సరానికి సర్కారీ వారి పాట నాలుగు లక్షలు ప్రతిపాదించగా, దుమ్ముగూడె మండలానికి సంబంధించిన శరత్ బాబు రూ 4 లక్షల 37వేలకు వేలంపాటలో దక్కించుకున్నారని, సమ్మక్క సారక్క ఫంక్షన్ హాల్ కి సర్కారీ వారి పాట 2, 70 ప్రతిపాదించగా భద్రాచలం కు చెందిన చినబాబు దొర 3లక్షల 34 వేలుకి వేలం పాటలో దక్కించుకున్నారని ఆయన అన్నారు. వేలం పాటలో పాల్గొని దక్కించుకున్న అభ్యర్థులు మూడు రోజులలో 50% పైకం కట్టాలని, ఆరు రోజులలో మొత్తం సొమ్ము చెల్లించి వారు వేలంపాటలో దక్కించుకున్న భవనాలను సంవత్సరం పాటు వారి ఆధీనంలో ఉంచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య, ఏటీడీవో నరసింహారావు, ఏపీవో పవర్ మునీర్ పాషా, మేనేజర్ ఆదినారాయణ, శ్రీనివాస్, వివిధ మండలాల నుంచి వచ్చిన టెండర్ దారులు పాల్గొన్నారు.

# పది ఫలితాలు విద్యార్థి భవితకు దిశా నిర్దేశం

**-విద్యార్థి సమగ్ర అభివృద్ధికి పది ఫలితాలు సూచిక**




టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – పది ఫలితాలు విద్యార్థి భవితను దిశానిర్దేశం చేస్తాయనీ, విద్యార్థి సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని మండల విద్యాశాఖ అధికారి ఠాకూర్ రామ్ సింగ్ అన్నారు. గురువారం బేతంపూడి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించారు. 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమనీ, ఇష్టపడి చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మరియు గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం తారా సింగ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నాగేశ్వరావు, సరోజ్ కుమార్, సైదులు, గోపాలకృష్ణ, యశోద, హైమావతి, మంగ వేడి, సురేష్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించి దేగల

**రూ.15వేల ఆర్థిక సహాయం**



అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన బాదిత కుటుంబాన్ని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి దేగల రామచంద్రరావు గురువారం పరామర్శించారు. మేజర్ పంచాయతీ పరిధిలోని మెరుపు కాలనీలో అగ్ని ప్రమాదం కారణంగా ఇల్లు పూర్తిగా దగ్ధం అయ్యి నిలువ నీడ కూడా లేకుండా పోయిన నిరు పేద కుటుంబాన్ని పరామర్శించిన దేగల రామచంద్ర రావు రూ. 15 వేలు నగదును ఆర్ధిక సహాయం చేశారు. జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఈ సహాయం చేసినట్లు రామచంద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ అభ్యర్థి ముయ్యబోయిన ఉమాదేవి, శ్రావణ్, నక్క సత్తి, మంగదొడ్డి ఆనందు, సాయి, బద్ది రెడ్డి రాజేష్, సాయితేజ, మల్లం రామకృష్ణ, క్రాంతి కుమార్, నటరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సామర్థ్యాల పెంపుకు కృషి చేయాలి



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) – విద్యార్థుల సామర్థ్యాల పెంపుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు జిల్లా అకడమిక్ కోఆర్డినేటర్ నాగరాజశేఖర్, జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి సైదులు సూచించారు. గురువారం మండలంలోని అచ్యుతాపురం, కోత్తనారంవారిగూడెం, అచ్యుతాపురం, అశ్వారావుపేట హైస్కూల్‌లను సంరద్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల వర్క్ బుక్స్, నోట్సులను, రికార్డులను, మధ్యాహ్నభోజన పథకాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రతీరోజు పాఠం పూర్తయినవెంటనే దానికి సంబంధించిన వర్క్ బుక్ లోని అంశాలను విద్యార్థులచే పూర్తి చేయించి తప్పులను సరిచేయాలని అలా చేయకపోతే కనీస భాషాగణిత సామర్థ్యాల సాధనా లక్ష్యం నెరవేరదని, అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాల మెరుగుదలకు కృషి చేయాలన్నారు. అనంతరం అచ్యుతాపురం, అశ్వారావుపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి డిజిటల్ తరగతుల కంటెంట్ సాఫ్ట్‌వేర్ పనితీరును గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు హరిత, సిఆర్‌పిలు ప్రభాకరాచార్యులు, మల్లేష్, సోమరాజు, రమేష్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు ప్రకటన చేయడం పట్ల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షరాభిషేకం చేశారు. గురువారం స్థానిక భద్రాచలం రోడ్‌లో గల శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పరేషన్ ప్రకటించిన సందర్భంగా మండల ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్యసంఘ అధ్యక్షులు శీమకుర్తి శ్రీనివాసరావు, టౌన్ అధ్యక్షులు జల్లిపల్లి లోక్ నాద్ గుప్త, మాజీ జిల్లా అధ్యక్షులు శీమకుర్తి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు కొణిజర్ల ఉమా మహేశ్వరరావు, గుడివాడ కృష్ణ, వాసవి క్లబ్ అధ్యక్షులు జల్లిపల్లి దేవరాజ్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక ప్రసాదరావు, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జల్లిపల్లి కృష్ణ, బోగవల్లి రాంబాబు, శీమకుర్తి సుబ్బారావు, తోకల సత్యనారాయణ, బాలయ్య, వంటిపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఫర్నిచర్ నాణ్యతను పరిశీలించిన రాష్ట్ర బృందం



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మన ఊరు–మనబడి కార్యక్రమంలో భాగంగా ఎంపికైన పాఠశాలల్లో చేపట్టిన పెయింటింగ్ క్వాలిటీని, కొత్తగా స్కూల్ కు ఇచ్చిన ఫర్నిచర్ క్వాలిటీని రాష్ట్ర బృందం పరిశీలించింది. గురువారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని శ్రీనగర్ పంచాయతీ ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మనబడిలో భాగంగా పంపిన ఫర్నిచర్ నాణ్యతను, గ్రీన్‌బోర్డ్సును, టేబుల్స్‌ను, పెయింటింగ్ నాణ్యతను ఈ బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. అదేవిధంగా వాల్ పెయింటింగ్స్ కూడా పరిశీలించారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ క్వాలిటీ కంట్రోల్ విభాగం ఇన్చార్జి ప్రభాకర్, ఇంజనీరింగ్ విభాగం ప్రతినిధి రాహుల్, ఫర్నిచర్ సరఫరా చేసిన నీల్ కమల్ కంపెనీ ప్రతినిధి కార్తికేయ ఈ బృందంలో ఉన్నారు. పాఠశాల హెచ్ఎం. ఎం.జ్యోతిరాణి ద్వారాస్కూల్లో ఉన్న ఇన్వాయిస్ లు, స్టాక్ రిజిష్టర్ లు పరిశీలించి ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.

# ఉచిత మెగా వైద్యశిబిరం విజయవంతం

బూర్గంపహాడ్, సూర్య (మేజర్‌న్యూస్) - మండలపరిధిలోని సారపాక తాళ్లగొమ్మూరు ఐటీసీ ఫంక్షన్ హాల్ లో గురువారం మేకా వసంత ఆధ్వర్యంలో బ్రింద పిల్లల ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా ఆరోగ్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరాన్ని తహశీల్దార్ ముజాహిద్ ఎంపీడీవో జమలారెడ్డితో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. శిబిరంలో సుమారు 300 మంది పాల్గొనగా బ్రింద ఆసుపత్రి వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జ్వరం, దగ్గు, జలుబు, మోకాళ్లనొప్పులు తదితర వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో ఎంపీవో సునీల్ శర్మ, ఐకేపీ ఏపీఎం నాగార్జున, ఆసుపత్రికి చెందిన వైద్యులు, వైద్యసిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



## మండల సేవకులకు గోదావరి వరద బాధితుల సహాయ సేవక్ అవార్డులు



– అవార్డులు ప్రధానం చేసిన జిల్లా కలెక్టర్ ప్రియాంక

చర్ల, సూర్య (మేజర్‌న్యూస్) – మండలంలోని వరద ప్రభావిత ముంపు ప్రాంతాల్లో గోదావరి వరదల సమయంలో, ప్రజలు నానా అవస్థలు పడుతుంటే వారి అవస్థలను చూసి ఆదుకున్న వారిలో స్వచ్ఛంద సంస్థలు పలువురు రాజకీయ నేతలు వ్యాపారవేత్తలు మీడియా ప్రతినిధులు సామాన్య ప్రజలు సైతం ముందుకు వచ్చారు కొందరు నగదు రూపంలో సాహాయం చేస్తుంటే ఇంకొందరు బియ్యం పప్పు చింతపండు ఆయిల్ ప్యాకెట్లు ఉప్పు, లాంటి నిత్యవసర సరుకులు అందజేశారు, మరికొందరు మానవతాధికృతంతో తమకు తోచిన, సహాయాలు అందించారు, అలాంటి మానవతావాదులకు,గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సహాయ సేవకు అవార్డులను జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ. 2022-23 గోదావరి వరదల్లో చిక్కుకున్న నష్టపోయిన బాధితులకు, తమ బాధ్యతగా సేవలందించిన సివిలియన్స్ ను అభినందిస్తూ, వారందరికీ మెమెంటోలను అందించి, శాలువాలతో సత్కరించడం జరిగింది... ఇదే స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ సేవలందించడం లో ముందుండాలని, ఒకరికొకరు సహాయపడడం అనేది ఓ మహత్కార్యం అని తెలిపారు... ఈ సందర్భంగా అవార్డులు పొందిన సేవకులకు, రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు, మీకోసం మేమున్నాం టీం చైర్మెన్ లయన్ నీలి ప్రకాష్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. అవార్డులు పొందిన వారిలో మండలంలోని ప్రముఖులు, వ్యాపారవేత్తలు రాజకీయ నాయకులు సంఘ సేవకులు ప్రజాప్రతినిధులు మీడియా మిత్రులు రైతులు ఉన్నారు.

## రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గుచూపాలి

– జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ





టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గుచూపాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వేల్పుల బాబురావు అన్నారు. గురువారం టేకులపల్లి మండలంలోని పలు గ్రామాలను సందర్శించి మండల వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణకు పలు సూచనలు చేశారు. కొత్త పోడు పట్టాలు వచ్చిన రైతులు కెవైసీ చేసుకునే విధంగా చూసుకోవాలని, సివిస్సి సెంటర్ ఏర్పాటు చేసి రైతులతో కె వై సీ చేయించాలని సూచించారు. అనంతరం తొమ్మిదవ మైలు తండా, కుంటల్ల, బోడు, సంపత్ నగర్ రైతులతో మాట్లాడారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గ చూపి దాని కోరకు పామ్ ఆయిల్ సాగు చేసుకోవాలని, ఆయిల్ ఫాం/పామాయిల్ చెట్టు జీవిత కాలం 30-50 సంవత్సం ఉంటుందని, ఈ పంట సాగు వల్ల ఎకరానికి ఖర్చు పోను లక్షరూపాయల వరకు పైగా ఆదాయం వస్తుందని, ఎకరానికి 50 మొక్కలు నాటాలని, వాటికి పుష్కలంగా నీరు అందిస్తే 10- 12 టన్నుల దిగుబడి వస్తుందని అన్నారు. ఎస్సీ ఎస్టీ రైతులకు 100% సబ్సిడీపై డ్రిప్ ఇస్తారని తెలిపారు. మొదటి నాలుగు సంవత్సరాలు అంతర పంటలసాగు ఖర్చు ఎకరానికి 4000 /- చొప్పున రైతుల ఖాతాలో జమ అవుతుందని అన్నారు. అనంతరం చింతోనిచెల్క గ్రామాలని చెందిన కంభంపాటి నరేష్, నవన్ సాగు చేస్తున్న సేంద్రీయ లంకదోసకాయ, టమాట, బీరకాయ, పామాయిల్ పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ వాసవిరాణి, ఇల్లందు, టేకులపల్లి ఏవోలు సతీష్, అన్నపూర్ణ, ఏఈఓలు విశాల, శ్రావణి, రమేష్, రెహన, ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధికి ఎస్ఎఫ్ఐ చేస్తున్న కృషి విశేషమైనది



–ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బయ్యా అభిమన్యు.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – భారతదేశ విద్యా రంగంలో స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ ఎఫ్ ఐ ) విశిష్టంగా కృషి చేస్తుందని జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు భయ్యా అభిమన్యూ తెలిపారు. ఇటీవల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇల్లెందు మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించగా విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అభినందన సభ గురువారం ఇల్లందులో ఏర్పాటు చేశారు.ఎస్ఎఫ్ఐ పదవ తరగతి టాలెంట్ టెస్ట్ లో ఇల్లందు మండల స్థాయి టాలెంట్ టెస్ట్ టాపర్లుగా జి.శ్రీజ మాంటిస్సోరి హై స్కూల్. ఎ..అభిజ్ఞ మార్గదర్శన్ హై స్కూల్. స్నేహ తివారి మాంటిస్సోరి హై స్కూల్విద్యార్థులు నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభా కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అభిమన్యు అధ్యక్షత వహించగా మార్గదర్శిని పాఠశాల హెడ్మాస్టర్ అరవపల్లి రాధాకృష్ణ, మాంటిస్సోరి హెడ్మాస్టర్ బిజు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులు శ్రీజ.85/100, అభిజ్ఞ, 83/100 స్నేహ తివారి 82/100 మార్క్స్ సాధించారని,మొదటి, ద్వితీయ , తృతీయ బహుమతులు షీల్డ్, లను ముఖ్య అతిథులు అందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు అరవపల్లి రాధాకృష్ణ,బిజు లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో రాణించాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. రానున్న పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఎస్ఎఫ్ఐ టాలెంట్ నిర్వహిస్తుందనీ, విద్యార్థులలో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు, పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు, విద్యార్థులను మానసికంగా దృఢంగా తయారుచేసేందుకు, వివిధ రకాల టీఎస్ ఆర్జేసీ పాలిసెట్ వంటి అనేక రకాల పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా పరీక్ష నిర్వహించామనీ, అన్నారు మండల వ్యాప్తంగా 20 పాఠశాలల నుండి 700 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారనీ తెలిపారు. సహకరించిన ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఇల్లందు మండల కమిటీ సభ్యులు కిషన్ సురేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బేతంపూడి పాఠశాలను తనిఖీ చేసిన కాంప్లెక్స్ హెచ్ఎం

టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – బేతంపూడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు సరైన సమయానికి రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నా సమాచారంతో టేకులపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్ గురువారం తనిఖీ చేశారు. ప్రతీరోజు విద్యార్థుల వరకు హాజరు శాతం ఉంటున్నా ఒక ఉపాధ్యాయుడు సరిగా విధులకు హాజరుకావడం లేదన్నా సమాచారంతో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సమయపాలన పాటించని ఉపాధ్యాయులు పై చర్యలు తీసుకుంటామని, ఉపాధ్యాయులు ముందస్తుగానే సెలవు పెట్టుకున్నారో ముందస్తుగానే సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఇకపై ఉపాధ్యాయులపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# గిరిజన రైతులకు కరెంటు సమస్య ఏర్పడకుండాచూడాలి

**-విద్యుత్ అధికారుల కు భద్రాచలం ఐటీడీఏ పీవో ఆదేశాలు..**





భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) - ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో గిరిజన రైతులకు కరెంటు సమస్య లేకుండ ఫారెస్ట్ అధికారులను కోఆర్డినేషన్ చేసుకొని కరెంటు సక్రమంగా సరఫరా అయ్యేలా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని తాసిల్దార్ లు, ఎంపీడీవోలు విద్యుత్ శాఖ ఏడి, డి ఈ, ఏ ఈ, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్లతో గిరిజన రైతుల పొలాలకు సరఫరా చేసే కరెంటు సమస్య తలెత్తకుండా చూసుకోవలసిన కార్యాచరణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన వారికి పలు సూచనలు ఇస్తూ ఆర్ ఓ ఎఫ్ ఆర్ ద్వారా పట్టాలు పంపిణీ చేసిన గిరిజన రైతుల పంట పొలాలకు కరెంటు సరఫరా అనేది తప్పనిసరి అని, అందుకు సంబంధిత విద్యుత్ అధికారులు, ఫారెస్ట్ అధికారుల సమన్వయంతో తప్పనిసరిగా గిరిజన రైతుల పొలాలకు కరెంట్ సరఫరా చేయాలని, గిరిజనుల పంట పొలాలకు కరెంటు ఇవ్వడానికి ఇబ్బందులు ఉంటే విద్యుత్ శాఖ అధికారులు,ఫారెస్ట్ అధికారుల దగ్గరికి పోయి పారం ఏ, పారం బీ, కలెక్ట్ చేసి తనకు సమర్పిస్తే డి ఎల్ సి సమావేశంలో ప్రవేశపెట్టి తప్పనిసరిగా అనుమతి తీసుకొని కరెంటు ఇప్పిస్తామని అన్నారు. గిరిజన రైతులకు కరెంటు సంబంధించిన పెండింగ్ లిస్ట్ ఏమైనా ఉంటే వెంటనే తనకు ప్రతిపాదన సమర్పించాలని, సంబంధిత అధికారులు గిరిజనులకు కరెంట్ సరఫరా చేయడానికి ఎవరైనా ఇబ్బందులు సృష్టిస్తే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని, గిరిజన రైతులకు మాత్రం పంట పొలాలకు కరెంట్ సమస్య లేకుండా చూడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని, ఆ దిశగా సంబంధిత అధికారులు వెంటనే పనులు ప్రారంభించి కరెంట్ సరఫరా చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, డిటిఆర్ఓఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఏపీఓ పవర్ మునీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీలకు దుస్తుల బ్యాగులు పంపిణీ



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) - మండల పరిధిలోని కృష్ణసాగర్ పంచాయతీలోని వలస ఆదివాసీ గ్రామాలైన బట్టిగూడెం, ఊర్లదోసపాడు, నకిరిపేట పంచాయతీలో ఎదుళ్లచెరువు వలస ఆదివాసీలకు గూంజ్ సంస్థ సహకారంతో సేవా ఆధ్వర్యంలో కుటుంబానికి అవసరమైన దుస్తులు, బ్యాగులను 100 కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు, సేవాసమితి అధ్యక్షులు కామిరెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పిల్లల చదువు కోసం అంగన్వాడీ షెల్టర్లు, కమ్యూనిటీ హాల్లు సొంతంగా ఏర్పాటు చేసుకున్నందుకు శ్రమకు తగిన ఫలితంలో భాగంగా వీటిని అందించినట్లు తెలిపారు. ఈ బ్యాగులో సుమారు రూ.3వేల విలువైన చొక్కాలు, ఫ్యాంట్లు, టీషర్టులు, చీరెలు, జాకెట్లు, టవల్స్, పంజాబీ డ్రస్లు, క్లాత్బ్యాగ్స్, చిన్నారుల డ్రస్లు ఉన్నట్లు తెలిపారు. వలస ఆదివాసీలు అటవీ ఉత్పత్తులను వినియోగించుకుంటూ ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్లు నల్లమోతు సురేష్, హరిబాబు, వలంటీర్లు పద్దం రాజు, రమేష్, చందు పాల్గొన్నారు.

## అక్షర శిల్పికి ఆత్మీయ సన్మానం



బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్)-అక్షరమే ఆయుధంగా భవిష్యత్ తరాలను పరిచయం చేసిన విద్యావేత్త, అక్షరశిల్పి, బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బీఎన్ఆర్ ను ఎస్ఆర్ఎఫ్ సంస్థ గురువారం ఘనంగా సత్కరించింది. ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా శ్రీరామనుజన్ ఫౌండేషన్ ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు పాఠశాలలు నడిపించే తీరు, విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధం చేసే విధానం, అత్యున్నత ప్రమాణాలు సేకరించి అందులో ఉత్తమంగా ఉన్న బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ఎన్నుకోవడంతో పాటు విద్యాసంస్థల అధినేత బీఎన్ఆర్ రాష్ట్రస్థాయి ఉత్తమ కరస్పాండెంట్ అవార్డును అందించి బ్రిలియంట్ పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి బీఎన్ఆర్ దంపతులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఐటీసీ టీఎన్టీయూసీ అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, బీఎంఎస్ నేత వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు మువ్వా వెంకటేశ్వర్లు, విష్ణుమూర్తి, కామేశ్వరరావులు హాజరై ఈ అభినందన సభలో బీఎన్ఆర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ ఆలయ జాతర పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) -మండలపరిధిలోని సారపాక గాంధీనగర్ లో కొలువైన శ్రీకనకదుర్గమ్మ ఆలయ జాతర వాల్ పోస్టర్లను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లాంఛనంగా ఆవిష్కరించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఏప్రిల్ 8 నుంచి 10వ తేదీవరకు నిర్వహించతలపెట్టిన జాతరకు సంబంధించి పోస్టర్లను ఎమ్మెల్యేచే ఆవిష్కరింపచేశారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను జాతరకు రావాల్సిందిగా ఆహ్వానించి అమ్మవారి ప్రతిమను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శివసాయికుమార్ శర్మ, సిలివేరు శ్రీనివాసరావు, సిలివేరు వీరాంజనేయులు, రాంజీ జగన్నాధరావు, మువ్వా వెంకటేశ్వరరావు, పేరాల శ్రీను, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయిలో ఉపాధిహామీ పనులను తనిఖీ

**- సామాజిక తనిఖీ బృందం**



చుంచుపల్లి, సూర్య (మేజర్న్యూస్) - 2022-23 ఆర్థిక సంవత్సరపు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నకు సంబంధించి చుంచుపల్లి మండలం పరిధిలో గల (18) గ్రామపంచాయతీలలో గత వారం రోజులుగా సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామసభల నిర్వహణ అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో సామాజిక




తనిఖీ బృందం గురువారం ప్రజా వేదిక నిర్వహించారు. ఇట్టి ప్రజా వేదిక సమావేశం నందు సామాజిక తనిఖీ బృందం గ్రామపంచాయతీల వారిగా జరిగిన పనుల వివరములు, అభ్యంతరములు చదివి వినిపించగా పంచాయతీ కార్యదర్శులు ఈజీఎస్ సిబ్బంది వివరణలు అందచేశారు. వీటికి సంబంధించిన అన్ని అంశాలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారి (అదనపు డిఆర్డిఓ) నమోదు చేశారు. బాధావత్ శాంతి ఎంపీపీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్ రవి అదనపు డి ఆర్ డి ఓ, ప్రకాష్ అంబుడ్స్ మన్ అధికారి, అనూష విజిలెన్స్ మేనేజర్, రమణారావు విజిలెన్స్ అధికారి, అనిల్ క్వాలిటీ కంట్రోల్ అధికారి, నర్సయ్య ఎస్ఆర్పి, వీడివి అశోక్కుమార్ ఎంపీడీవో ,గుంటి సత్యనారాయణ ఎంపీవో, రఘుపతి ఏపీవో, పిల్లి నాగరాజు ఈజీఎస్ ఈసీ, అనిల్ ఈజిస్ టీఏలు స్వాతి, కోటేష్, ఈజిఎస్టీఏలు, యశ్వంత్, ఆదినారాయణ ఫీల్డ్ అసిస్టెంట్, కేస్లి ఫీల్డ్ అసిస్టెంట్, దేవదాసు ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు, వివిధ అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, సామాజిక తనిఖీ బృందం మొదలగు వారు పాల్గొన్నారు.

# రైతాంగ పోరాటానికి సంఘీభావం తెలిపిన ప్రజాసంఘాలు




పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని స్వామినాథన్ సిఫారస్ లను అమలు చేయాలని ఢిల్లీ కేంద్రంలో జరుగుతున్న వేలాదిమంది రైతుల పోరాటానికి మద్దతుగా ప్రజాసంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలో సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో... పార్టీ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ మీదుగా ధర్నా చౌక్ వరకు ప్రదర్శన నిర్వహించి సంఘీభావ సభ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో మార్క్స్ 141 వ వర్ధంతి సందర్భంగా కార్ల్ మార్క్స్ కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా పార్టీ రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ప్రగతిశీల రైతు సంఘం, ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ముద్దా బిక్షం, బుర్ర ఎంకన్న, అమర్లపూడి రాము,నూపా భాస్కర్, జిల్లా నాయకులు కల్లూరు కిషోర్, ధర్మ, పూనెం రమేష్, రాయబారపు వెంకటేశ్వర్లు, వై రామారావు, నకిరేకంటి నాగేశ్వరావు, గాంధీ, ఐఎఫ్టియు జిల్లా నాయకులు పి.సతీష్, నిమ్మల రాంబాబు, వై.గోపాలరావు, వేల్పుల రమేష్, సిపిఎం పార్టీ అనుబంధ రైతు సంఘం జిల్లా నాయకుడు, తదితరులు పాల్గొన్నారు.

# మేరు సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.




పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గం మేరు కుల ఫెడరేషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపిన నిర్ణయానికి పాల్వంచ మేరు సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భ ంగా పాల్వంచ మేరు సంఘ అధ్యక్షులు కీర్తి సత్యనారాయణ ఇంటివద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసినారు. అనంతరం అధ్యక్షులు కీర్తి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ఫెడరేషన్ ఏర్పాటు అనేది అనేక సంవత్సరాల మేరుకుల ఆకాంక్ష అని తెలిపినారు, అలాగే అర్హులైన పేదవారికి కులవృత్తికి కుట్టు మిషన్లు పంపిణి, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘ ఉపాధ్యక్షులు రాపర్తి సత్యనారాయణ, మాడిశెట్టి రాజమనోహర్, మాడిశెట్టి సతీష్ కార్యదర్శి రేఖల ప్రభాకర్, కుల సంఘ సభ్యులు మాడిశెట్టి కిట్టు, కొక్కు యశ్వంత్, సాయి, సంధ్యారాణి, లక్ష్మి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు పాఠశాల నిర్వహణ బాధ్యతలు

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**- ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ**






కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలని సి.ఎస్ కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూని ఫామ్ కుట్టే బాధ్యతను స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించా మని, జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాంలో కుట్టే సామర్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ అందించాలని సి ఎస్. కలెక్టర్లకు సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకు రావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌలిక వసతులు అమ్మ పాఠశాల కమిటీల ద్వారా జూన్ 10 వరకు కల్పించాలని సిఎస్ తెలిపారు. యూడిఐఎస్ఈ 2023 డేటా ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులను గుర్తించి కలెక్టర్లు వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద రూ.25 వేల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించవచ్చని, పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయల వరకు ఎంపీడీవో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని, లక్షకు పైగా పనులకు ఎం బుక్ లను పరిశీలించి జిల్లా కలెక్టర్ చెలింపులు చేస్తారని, అవసరమైన నిధులు కలెక్టర్ వద్ద అందుబాటులో ఉంచుతామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకుంటామని, పాఠశాలల్లో చేపట్టాల్సిన కనీస సదుపాయాల పనులకు వెంటనే పరిపాలన అనుమతులు జారీ చేస్తామని, అమ్మ పాఠశాల కమిటీలు, ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేస్తూ పనులు క్షేత్రస్థాయిలో వెంటనే ప్రారంభిస్తామన్నారు. పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫాం అందించడం కోసం ఇప్పటికే కొలతలు తీసుకున్నామని, శ్వసక్తి మహిళా సంఘాలకు పాఠశాల యూనిఫారం కుట్టే బాధ్యత అప్పగిస్తామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో చర్చించి పలు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, గురుకులం పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర టైలరింగ్ లో ప్రావీణ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వెంటనే ఆర్డర్ ప్లేస్ చేయాలని, సకాలంలో విద్యార్థులకు ఏక రూప దుస్తులు అందే విధంగా అవసరమైన సహకారం మహిళా సంఘాలకు అందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి వారం ఏకరూప దుస్తుల కుట్టు పురోగతిని పరిశీలించాలని, ప్రతి విద్యార్థి సైజులను పక్కాగా తెలుసుకొని దానికి అనుగుణంగా ఏక రూప దుస్తులు కుట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం కల్పించవద్దని కలెక్టర్ అన్నారు. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న టాయిలెట్ల పునరుద్ధరణ, బాలికలకు అదనపు టాయిలెట్ల నిర్మాణం, త్రాగునీటి సౌకర్యం కల్పించడం, విద్యుత్ వంటి పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ వెంటనే ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ వెంకటేశ్వర చారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యాచందన, సి.పి.ఓ. శ్రీనివాసరావు, మైనింగ్ అధికారి జై సింగ్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సంజీవరావు, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఇందిరా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయిని నిర్మూలించడానికి అందరి సహకారం అవసరం

## – సీఐ వినయ్ కుమార్...

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – గంజాయి సేవనాన్ని, రవాణాను అరికట్టడానికి జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ నేతృత్వంలో పోలీస్ శాఖ కృత నిశ్చయంతో ముందుకు సాగుతుందని, అందుకు ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు స సమాచారం ఇచ్చి సహకరించాలని పాల్వంచ సీఐ వినయ్ కుమార్ కోరారు. బుధవారం పాల్వంచలో గంజాయి పట్టు పడడం, అందులో ఏడుగురు యువకులు ఉండడం, ముఖ్యంగా వారిలో నలుగురు పాల్వంచ వారై ఉండడంతో గురువారం సిఐ కార్యాలయంలో ప్రత్యేక మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ వినయ్ కుమార్ మాట్లాడుతూ గంజాయి రవాణాని అరికట్టడానికి పోలీసు శాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని, ప్రత్యేక నిగా బృందాలను ఏర్పాటు చేసిందని ఆ క్రమంలోనే గంజాయిని పట్టుకోగలిగామని, నిందితులను రిమాండ్ చేయగలిగామని అన్నారు. యువకులు గంజాయికి బానిసలై దానిని సేవిస్తూ, అక్రమ మార్గంలో డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడుతున్నారని, ఈ పరిణామం యువతపై పెను ప్రభావం చూపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలోని ప్రజలు, యువకులు, మేధావులు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామాల్లోని పెద్దలు, మీడియా మిత్రులు స్వచ్ఛందంగా గంజాయి రవాణాపై తమకు తెలిసిన సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. గంజాయి సేవించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని, వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించడమే కాక నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాల్వంచ టౌన్ అడిషనల్ ఎస్ఐ రాఘవయ్య, రూరల్ ఎస్సై శ్రీనివాస్ పాల్గొన్నారు.



# మార్క్సిజం అజేయమైనది - ముద్దా భిక్షం



కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్) – జర్మన్ శాస్త్రవేత్త, తత్త్వవేత్త, ఆర్థికవేత్త, సామాజికవేత్త, పాత్రికేయుడు, సోషలిస్టు విప్లవకారుడు కార్ల్ మార్క్స్ రచించిన మార్క్సిజం అజేయమైనదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) రాష్ట్ర నాయకులు ముద్దా భిక్షం అన్నారు. కార్ల్ మార్క్స్ 141వ వర్ధంతి సందర్భంగా కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రజాపంథా కార్యాలయంలో గురువారం వర్ధంతి సభ నిర్వహించారు.ముందుగా మార్క్స్ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత జర్మనీలోని ట్రయర్ పట్టణంలో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన మార్క్స్, రాజకీయ ఆర్థికశాస్త్రం, హెగెలియన్ తత్త్వశాస్త్రం చదువుకున్నారని తెలిపారు. యుక్తవయస్సులో జర్మన్ ఆలోచనాపరుడైన ఫ్రెడెరిక్ ఏంగెల్స్ తో కలిసి తన చింతన అభివృద్ధి చేసుకుంటూ, పలు పుస్తకాలు ప్రచురించాడని,1848 నాటి కరపత్రమైన కమ్యూనిస్ట్ మేనిఫెస్టో వాటన్నిటిలోకీ సుప్రసిద్ధమైందన్నారు.తదుపరి కాలంలో మేధో, ఆర్థిక, రాజకీయ చరిత్రను అతని రచన ప్రభావితం చేసిందని కొనియాడారు.సమాజం, ఆర్థిక శాస్త్రం, రాజకీయాలు వంటి వాటిపై మార్క్స్ సిద్ధాంతాలను కలగలిపి మార్క్సిజంగా పిలుస్తున్నారని అన్నారు. వర్గ పోరాటాల ద్వారా కార్ల్ మార్క్స్ మానవ చరిత్రలోకెల్లా అత్యంత ప్రభావశీలమైన వ్యక్తుల్లో ఒకరిగా పేరొందారని, ఆయన ఆర్థిక శాస్త్రంలో ఆయన కృషి శ్రమ ఎనలేనిదని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎందరో మేధావులు, కార్మిక సంఘాలు, కళాకారులు, రాజకీయ పార్టీలు మార్క్స్ ఆలోచనాధార, తాత్త్వికత, కృషిలకు ప్రభావితం అయ్యాయని,చాలామంది ఆయన ఆలోచనను స్వీకరించడమో, మార్పుచేసుకోవడమో చేశారని,మార్క్స్ ని సామాన్యంగా ఆధునిక సామాజికశాస్త్ర నిర్మాతల్లో ఒకరిగా పేర్కొంటారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము నూపా భాస్కర్ జిల్లా నాయకులు కల్లూరి కిషోర్ ,నిమ్మల రాంబాబు, ఏదులాపురం గోపాలరావు, భానోత్ ధర్మ, పెద్దబోయిన సతీష్, పూనెం రమేష్, వేల్పుల రమేష్, నాగేశ్వరావు, రామారావు, వీరబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే కాంగ్రెస్ లక్ష్యం



## – డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వం, సూర్య (మేజర్న్యూస్) – అఖిల భారత కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ పాల్వంచ మండల, పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ దేశానికి గాంధీ కుటుంబమే శ్రీరామరక్ష అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై అవిశ్రాంతంగా ప్రచారం చేయాలన్నారు. వర్గ విభేదాలకు తావివ్వకుండా రాహుల్ గాంధీని ప్రధానిని చేసే భాద్యత కార్యకర్తలదేన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల అమలులో సఫలీకృతం అవుతున్నదన్నారు. ఆరు గ్యారంటీలలో ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేసిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ఎల్డిఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, కాంగ్రెస్ నాయకులు బత్తుల వెంకటేశ్వరరావు, భట్టు మురళి, భూక్యా గిరిప్రసాద్, మధు, చాంద్పాషా, మెంటం రాము, భూక్యా రాములు, కీసర రామ్మూర్తి, డిష్ నాగేశ్వరరావు, ముత్యాల మంగయ్య, స్వాతిరెడ్డి, శ్రీలతారెడ్డి, పులి సత్యనారాయణ, భట్టు ప్రవీణ్, గండు భరత్, రవూఫ్, అరిగే గోపికృష్ణ, బాలు నాయక్, జల్లారపు నాగేశ్వరరావు, రాంబాబు, తెల్లం మహేష్లి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించొద్దు

## –మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య




కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించొద్దని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పిలుపునిచ్చారు. గురువారం జాతీయ రైతు సంఘాల ఎస్కేఎం పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఢిల్లీ రైతు ఉద్యమానికి సంఘీభావ ర్యాలీ నిర్వహించి అనంతరం జరిగిన సభలో ఎస్కేఎం రాష్ట్ర నాయకులు ముద్దా బిక్షం, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక చట్టాల వెనక్కి తీసుకోవాలని అన్నారు. మోడీ ప్రభుత్వం మొదటిసారిగా అధికారంలోకి వచ్చే ముందు విదేశాల్లో ఉన్నటువంటి నల్లధనాన్ని వెనక్కి తీసుకొస్తామని చెప్పి దేశ ప్రజలందరూ జన్ధన్ ఖాతాలు తీయండి అందరి ఖాతాల్లో రూ 15 లక్షలు జమ చేస్తానని చెప్పి యువతకి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చాడని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలుపరచకుండానే మరోసారి ప్రధానమంత్రి కావాలని మాయా మాటలు చెప్తున్నారని అన్నారు. అదేవిధంగా దేశ రాజధానిలో కేంద్ర ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలనీ డిమాండ్ తో 13 నెలల పాటు ఉద్యమిస్తే నరేంద్ర మోడీ రైతు ఉద్యమాలకు దిగివచ్చి రైతుల డిమాండ్ల సాధనకు ఒప్పుకొని ఇప్పుడు దొంగ చాటున పాత చట్టాలను కొనసాగించే విధంగా ప్రయత్నాలు కనిపిస్తున్నాయని వారు అన్నారు.ఎలక్ట్రిక్ పవర్ ప్లాంట్స్, రహదారులు, సముద్ర మార్గాలు, రైల్వేలు, తదితర ప్రభుత్వ సంస్థలు అమ్మివేశారని అన్నారు.ఈ దేశ సంపద ఆదానికి, అంబానీ చెందినటువంటి కార్పొరేట్ సంస్థలకు అప్ప చెప్పడం సిగ్గుచేటు అన్నారు.దాదాపు 250 పైగా రైతు సంఘాలు దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో మళ్లీ ఉద్యమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న రైతులు కర్షకులు కార్మికులు మేధావులు ఒకతాటిపై కొచ్చి మోడీ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో గట్టి గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర ఎంకన్న. జిల్లా కార్యదర్శి కల్లూరు కిషోర్. సహాయ కార్యదర్శి బానోత్ ధర్మ. నాయకులు ను పా భాస్కర్. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అమరపూడి రాము. ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి వై గోపాలరావు కోశాధికారి పెద్ద బోయిన సతీష్. నిమ్మల రాంబాబు వేల్పుల రమేష్. సిపిఎం నాయకులు సలీం. నాగేశ్వరరావు. రమేష్. రామారావు. వీరబాబు. పెంకన్న. గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా భవిత పాఠశాలలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలి

## –సతీష్ గుండపునేని



కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్) – ఇంద్రానగర్ కాలనీ భవిత సెంటర్లో ( మానసిక వికలాంగుల పాఠశాల) గురువారం నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ కార్యక్రమానికి తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘ(టివిపి ఎస్) సభ్యులు పాల్గొని ఉపాధ్యాయులను, ఫిజియోను అభినందించారు. ఈ సందర్భంగా భవిత సెంటర్ దివ్యాంగ పిల్లలకు కావలసిన ఆట వస్తువులు మౌలిక సదుపాయాలను ప్రధానోపాధ్యాయురాలు మేకల జ్యోతి రాణి, ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, వి జేఏసీ చైర్మన్ సతీష్ గుండపునేని మాట్లాడుతూ దివ్యాంగులకు సేవ చేస్తే దైవ సేవతో సమానమని, జిల్లావ్యాప్తంగా ఉన్న భవిత పాఠశాలలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సాధించి వాటికి కావాల్సిన ర్యాంపులు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు, వారి మానసిక అభివృద్ధికి తోడ్పడే ఆట వస్తువులు సమకూర్చాలన్నారు. కరోనా తర్వాత చాలా భవిత సెంటర్లు మూతపడ్డాయని దానివలన కొన్ని మారుమూల ప్రాంతాలలో సేవలు అందక చిన్నారులు వారి తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వీటి పై అధికారులు ప్రత్యేక దృష్టి సాధించి వాటికి కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పిస్తే ఈ దివ్యంగా పిల్లలు సైతం సామాన్య పిల్లలతో పోటీపడేలా తీర్చిదిద్దగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో విజేఏసీ జిల్లా కన్వీనర్ కాటి నాగేశ్వరరావు, లక్ష్మీదేవి పల్లె మండల అధ్యక్షులు చాంద్ పాషా మహిళా నాయకురాలు శైలజ భవిత ఉపాధ్యాయులు జానకి, స్వప్న, ఫిజియోథెరపిస్ట్ రూతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో జి.ఎంతో పరిచయ కార్యక్రమం



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ త్యాగరాజు, ఐఎన్టియుసి సీనియర్ నాయకులు ఆల్బర్ట్ సమక్షంలో ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో జి.ఎం తో పరిచయ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ శాలెం రాజు ఐఎన్టియుసి బ్రాంచ్ కమిటీ నాయకులకు శుభాకాంక్ష లు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియాలో సేఫ్టీ తో కూడిన ప్రొడక్షన్ రావడానికి కృషి చేయాలని, ఉద్యోగుల సంక్షేమంలో సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు. త్యాగరాజన్ , రజాక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థను ప్రొడక్షన్, ప్రొడక్టివిటీతో అన్ని విధాల సహాయ సహకారాలు సింగరేణి సంస్థకు అందిస్తామని కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేస్తామని, కార్మికుల పక్షాన ఉండి కార్మికుల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బ్రాంచ్ కమిటీ సభ్యులందరు పాల్గొన్నారు.

# మానవాళికి దిక్సూచి గా నిలిచిన మిలీనియం మహనీయుడు కార్ల్ మార్క్స్



**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శ్రీధర్, రమేష్**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - మానవాళికి దిక్సూచి గా నిలిచిన కార్ల్ మార్క్స్ వర్థంతి సందర్భంగా మంచికంటిభవన్‌లో మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వర్ధంతి కార్యక్రమాన్ని ఉదేసించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, భూక్యా రమేష్ మాట్లాడుతూ దోపిడీ వ్యవస్థ ను రూపుమాపడానికి పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ దాస్ కాపిటల్ అనే గ్రంధాన్ని రచించి దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ముందుకు సాగాలని, అందరూ సమానంగా ఉండే సోషలిస్ట్ వ్యవస్థ తీసుకురావాలని మానవాళికే ఒక పాఠాన్ని నేర్పిన మహానుభావుడు కార్ల్ మార్క్స్ అని అన్నారు. మార్క్స్ మరణించి 141 అయినప్పటికీ నేటికీ ఆయన కలలు కన్న సమాజం కోసం కమ్యూనిస్టు కార్యకర్తలు మేధావులు నూతన సమాజం కోసం పోరాటాలు చేస్తూనే ఉన్నారని తెలిపారు. మార్క్సిజం ఒక అజేయ శాస్త్రం అని మార్క్సిజమే లేకపోతే సైన్స్ కూడా ముందుకు సాగేది కాదని అన్నారు. శాస్త్రీయ బద్ధమైన విధానంతో కార్మికులు పెట్టుబడుదారులు మధ్య ఘర్షణ అనేక వివాదాలు వచ్చినప్పటికీ చివరికి కార్మిక వర్గమే విజయం సాధిస్తుందని చెప్పిన మహోన్నత వ్యక్తి మార్క్స్ అని అన్నారు. సోషలిస్టు దేశాలు నేటికీ పెట్టుబడుదారి వర్గానికి సింహ స్వప్నంలా ఉన్నాయని ఆయన అన్నారు భారతదేశంలో మార్క్సిస్టు మూలాలు బలంగా ఉన్నాయని కార్పొరేట్ శక్తులకు దాసోహం చేస్తున్న మతోన్మాద బీజేపీపై నిర్దిష్టమైన అంచనాలు కట్టి వడ గూర్చి వాళ్లకు వ్యతిరేకంగా ఆక్సిజన్ ఆక్సిజన్ అమలు చేయాలని ఆ రకమైనటువంటి విధి విధానాలతో కార్మిక కర్షక మైత్రితో ఉద్యమాలు నిర్మించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు డివీరన్న, జునుమల నగేష్, పి.రాజారావు, కూరపాటి సమ్మయ్య, సలీం, భద్రం సుబ్బారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముందుగానే నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించిన కొత్తగూడెం ఏరియా

**- జిఎం షాలెంరాజు**




కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - కొత్తగూడెం ఏరియాకు ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 129.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని 18 రోజులు మిగిలి ఉండగానే 129.74 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించినట్లు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేంరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యం 128.01ని మార్చి 31వ తారీఖున పూర్తి చేయగా దాన్ని అధిగమిస్తూ ఈ ఆర్థిక సంవత్సరం 18 రోజుల ముందుగానే ఉత్పత్తిని 105% వృద్ధి శాతంతో లక్ష్యాన్ని అధిగమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించుటలో సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం దిశ నిర్దేశాలతో, డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) జి.వెంకటేశ్వరరెడ్డి సలహా, సూచనలతో లక్ష్యాలను సాధించడం జరిగింది. ఈ లక్ష్యసాధనలో భాగస్తులు అయినటువంటి ఉద్యోగులకు, అధికారులకు, యూనియన్ ప్రతినిధులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే ఇదే స్ఫూర్తితో రానున్న ఆర్థిక సంవత్సరం ( 2024-25)కు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 157.50 లక్షల టన్నులను కూడా రక్షణతో కూడిన ఉత్పత్తి, రవాణా సాదించి కంపెనీ పురోగాభివృదికి కృషిచేయాలని తెలిపారు.

# భూగర్భగనులలో పైకప్పు ప్రమాదాలను ముందస్తుగా గుర్తించే ఆధునిక సాంకేతికత

**- సింగరేణి సిఎండి ఎన్.బలరామ్**
**- ఉన్నతాధికారులకు వివరించిన ఆస్ట్రేలియా బృందం**
**- ప్రయోగాత్మకంగా ఒక గనిలో ఏర్పాటుకు పరిశీలన**





కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - భూగర్భ గనులను నూరు శాతం ప్రమాదరహిత గనులుగా రూపొందించడం కోసం సింగరేణి యాజమాన్యం అంతర్జాతీయస్థాయిలో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను పరిశీలిస్తోందని, మేలైన సాంకేతికతను వినియోగించడానికి సింగరేణి సిద్ధంగా ఉందని సంస్థ చైర్మెన్ అండ్ ఎండి ఎన్.బలరామ్ పేర్కొన్నారు. భూగర్భ గనులలో పైకప్పుకూలి జరిగే ప్రమాదాలను నివారించడం కోసం ఆస్ట్రేలియా దేశానికి చెందిన నోమ్ అనే సంస్థ కొత్తగా రూపొందించిన ఆధునిక పరికరాల పనితీరును గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో పరిశీలించిన తరువాత పై ఆయన ఉన్నత స్థాయి అధికారులతో చర్చించారు. భూగర్భగనులలో రక్షణ చర్యలు ఎన్నో తీసుకున్నప్పటికీ అకస్మాత్తుగా పైకప్పు కూలి కార్మికులు మృతిచెందిన సంఘటనలు గతంలో అనేకం జరిగాయి. కాగా ఆస్ట్రేలియాకి చెందిన ప్రముఖ పరిశోధన సంస్థ నోమ్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పై కప్పు ప్రమాదాలు జరగకముందే ముందస్తు హెచ్చరికలు జారీ చేసే ఒక యంత్ర విభాగాన్ని రూపొందించారు. దీనివలన పైకప్పు ప్రమాదం జరగకముందే గనిలోని కార్మికులను అధికారులు హెచ్చరిస్తూ ఫ్లాష్ లైటింగ్ ద్వారా కానీ సైరన్ ద్వారా గాని ఇది అప్రమత్తం చేస్తుంది. దీనివలన ప్రమాదాన్ని నివారించడం కోసం అన్ని రకాల చర్యలు తీసుకొని, ప్రాణ నష్టం జరగకుండా చూసే అవకాశం ఏర్పడుతుంది. ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సింగరేణి సంస్థలో కూడా వినియోగించాలని కోరుతూ ఆస్ట్రేలియాకి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నాథన్ ఓవెన్, జనరల్ మేనేజర్ కేసన్ ఫిన్ లెన్ సంస్థ సిఎండి, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, జనరల్ మేనేజర్ (ఆర్ అండ్ డి) ఎస్డిఎం సుభానికి డెమో స్టేషన్ ద్వారా వివరించారు. దీనిపై డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ జి వెంకటేశ్వర్ రెడ్డి వివరిస్తూ ప్రమాదాల నివారణకు ఇప్పటికే సింగరేణి సంస్థ అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తుందని, భూగర్భంలో పైకప్పు కిందికి జారడం పైన ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసే ఈ కొత్త సాంకేతికత వల్ల ప్రమాదాలను నూరు శాతం అరికట్టే అవకాశం ఉందన్నారు. జనరల్ మేనేజర్ (ఆర్ అండ్ డి ) ఎస్. డి.ఎం సుభాని మాట్లాడుతూ ఆస్ట్రేలియా బృందం వారు ఇచ్చిన డెమోనిస్ట్రేషన్ ను పరిశీలించామని, దీనిపై ఉన్నత స్థాయిలో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని వివరించారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా కొండా దేవయ్యను నియమించాలి.

**- మున్నూరు కాపు అధ్యక్షులు మేకల వెంకటేశ్వరు**

ములకలపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - గత పది సంవత్సరాలుగా మున్నూరు కాపు కార్పొరేషన్ కోసం పోరాటం చేసిన కొండా దేవయ్య పటేల్ను మున్నూరు కార్పొరేషన్ చైర్మన్ గా నియమించాలని మున్నూరు కాపు అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ములకలపల్లి గ్రామంలో జరిగిన పత్రిక సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మున్నూరు కాపు అభివృద్ధి కోసం కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ ప్రకటించడంతో తమకు ఎంతో సంతోషం కలిగించింద న్నారు.. కొండా దేవయ్య రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపుల కోసం గ్రామ గ్రామాన చైతన్యం తీసుకొని వచ్చారని వారిని కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించాలన్నారు. అలాగే మున్నూరు కార్పొరేషన్ ఏర్పాటులో ముఖ్యపాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. శ్రీధర్‌బాబు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. దానసరి సీతక్క. తుమ్మల నాగేశ్వరరావు. బట్టి విక్రమార్క లకు మున్నూరు కాపు తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు గౌరవ అధ్యక్షులు పువ్వాల మంగపతి, ప్రధాన కార్యదర్శి పుష్పాల చందర్రావు, కోశాధికారి అయిత శేషగిరిరావు, ములకలపల్లి గ్రామ అధ్యక్షుడు బుగ్గారపు సత్యనారాయణ, గ్రామ కమిటీ కార్యదర్శి మిర్యాల అవినాష్, మండల నాయకులు హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.




# మాదిగ కార్పొరేషన్ ఏర్పాటు

**- హర్షం వ్యక్తం చేసిన/మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు**



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో మాదిగలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు కు ఆమోదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, క్యాబినెట్ మంత్రులకు మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కోయ్యడ వెంకన్న, బరిగెల భూపేష్. ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. గురువారం రామవరం లోని అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన ముఖ్యుల సమావేశంలో వెంకన్న, భూపేష్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పేర్కొన్నప్పటికి తన హామీని నిలబెట్టుకోలేద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని 100 రోజులోపే ఆమలు చేసిందని, అసలైన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ అని కొనియాడారు. ఈ సమావేశంలో మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు సామర్ల సమ్మయ్య, కొత్తూరు మదనయ్య, ఇండిగపల్లి శంకర్, సిహెచ్ శివప్రసాద్, నమిల్ల మధు, మద్దికుంట గణేష్, జి.అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఏకగ్రాతతో చదవాలి.....



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....

ప్రతీ విద్యార్థి ఏకగ్రాతతో చదివి 10 వ తరగతిలో మంచి మార్కులు సాదించాలని మాజీ ఎంపీటీసీ లింగారెడ్డి కోరారు. గురువారం నాయకన్ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన 10 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత్తులుగా అభివృద్ధి చెందిన జన్మనిచ్చిన తల్లితండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు మంచి గుర్తింపు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేతాజీ భీష్మా చారి, సుధీర్ రెడ్డి, కిన్నెర సైదులు, గడ్డం ఉపేందర్, హోజ్జు తదితరులు పాల్గొన్నారు.....

## 108 పైలెట్ నరేష్ సేవలు అమోగం..

### -ప్రశంసా పత్రం అందజేత :




కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.....

భద్రాద్రి కొత్తగూడెంలో 108 అంబులెన్స్ పైలట్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో బాగంగా కూసు మంచి 108 అంబులెన్స్ పైలట్ నరేష్ సేవలు



అమోగం అంటూ అతనికి ప్రశంస పత్రం ఉమ్మడి108 అంబు లెన్స్ లో పైలట్లుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కి గురువారం కొత్తగూ డెంలో నూ తన మేలుకోవుల పట్ల శిక్షణ నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో సుమారు 40 మంది అంబులెన్స్ పైలట్లు పాల్గొనగా నిబద్ధతతో శిక్షణా తరగతుల్లో పాల్గొని, అధికారుల మన్ననలు పొందిన కూసుమంచి108 అంబులెన్స్ పైలట్ నరేష్ సంస్థ ఉమ్మడి జిల్లా మేనేజర్ భూమ నాగేందర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా నరేష్ మాట్లాడుతూ ,సమయపాలన పాటిస్తూ సరైన సమయంలో ఆపదలో ఉన్న వారిని రక్షించేందుకు సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు సాయి కిరణ్, ప్రణయ్, ఉమ్మడి జిల్లాలోని పైలట్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలకు బరువుల మిషన్లు పంపిణీ



ఖమ్మం :సూర్య మేజర్ న్యూస్.....

సారధి నగర్ జూబ్లీపుర 48వ డివిజన్లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల శ్రీ రామ మందిరం దగ్గర అంగన్వాడి కేంద్రాలకు డిజిటల్ మిషన్ పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ అధ్యక్షులు బోజడ్ల సత్యనారాయణ , డివిజన్ ఇంచార్జ్ తవిడ బోయిన రవీంద్ర , మహిళా అధ్యక్షులు సింగారం యకలక్ష్మి , మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య తదితరుల ఆధ్వర్యంలో డిజిటల్ వేయింగ్ మిషన్ పంపిణీ జరిగినది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిడిఓ హరిత , సూపర్వైజర్ , హెడ్ మాస్టర్ నీరజ పాల్గొన్నారు . ఈ వేయింగ్ మిషన్లకు సహకరించిన దాతలు పండ్ల ఉదయభాస్కర్ పద్మా మరియు 48వ డివిజన్ బూతు బాధ్యులు పాల్గొని జయప్రదం చేసినారు .

# హామీ ఇవ్వకపోయినా కాంగ్రెస్ అంకితభావం

### - ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు కాంగ్రెస్ చిత్తశుద్ధి

### - హర్షం వ్యక్తం చేసిన డాక్టర్ పులిపాటి







ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ ఏనాడూ చెప్పక పోయినా ఆర్యవైశ్యుల పట్ల ఆ పార్టీ చిత్తశుద్ధిని ప్రదర్శించిందని ఆర్యవైశ్య సంఘ నేతలు హర్షం వ్యక్తం చేశారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నిక మేనిఫెస్టోలో కూడా ఆ పార్టీ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు ప్రతిపాదన తేలేదని, అయినప్పటికీ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ప్రకటించడం గొప్ప పరిణామమని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ పులిపాటి ప్రసాద్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కోసం 2014 ఎన్నికల నాటి నుంచి తాము ప్రభుత్వంతో పోరాడుతున్నామని చెప్పారు. 2018 ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టినప్పటికీ రెండోసారి అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ కార్పొరేషన్ ఏర్పాటును విస్మరించిందని పేర్కొన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటును మేనిఫెస్టోలో చేర్చనప్పటికీ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే కార్పొరేషన్ ఏర్పాటుపై మంత్రివర్గంలో ఆమోదించి ఆర్యవైశ్యుల పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకుందని తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీ కార్యదీక్షకు నిదర్శనమని స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా వేచి చూస్తున్న తమ స్వప్నాన్ని కళ్ళ ముందుకు తెచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు "అనుముల రేవంత్ రెడ్డి" కి ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని డాక్టర్ పులిపాటి ప్రసాద్ ప్రకటించారు. అలాగే అందని ద్రాక్షలాగే మిగులుతుందని భావించిన తమ కలని సాకారం చేయడంలో కృషి చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి "తుమ్మల నాగేశ్వరరావు" ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు. తదుపరి స్వీట్స్ ను పంచిపెట్టారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు డాక్టర్ పులిపాటి ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ,ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు, వనమా విశ్వేశ్వరరావు,సిద్దంశెట్టి శ్రీకాంత్,వెల్లంపల్లి సుబ్బారావు, కొంకిమళ్ళ మృత్యుంజయ గుప్తా, కొదుమూరు భద్రయ్య, బూరెల పుల్లారావు, నూకల వాసు తదితరులు ఉన్నారు.

# ప్రపంచగతి మార్చిన మార్క్స్ ఆలోచనలు

### -ఆయన సిద్ధాంతాలే ప్రత్యామ్నాయాలు



సూర్య ప్రతినిధి ఖమ్మం.

ప్రపంచగతిని మార్క్స్ ఆలోచనలు మార్చివేశాయని సంక్లిష్ట స్థితిలో ఆ ఆలోచనలు దారి చూపుతున్నాయని సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. శ్రమ దోపిడి పోవాలంటే నవీన సమాజ నిర్మాణం జరగాలన్న మార్క్స్ ఆలోచనల వైపు ప్రపంచం మరలకతప్పదన్నారు. మార్క్స్141వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక సి.పి.ఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ,ఆర్థిక సామాజిక పరిణామాలను150 ఏళ్ళకు పూర్వమే ఊహించి వాటి పరిష్కారానికి అక్షర రూపమిచ్చిన మార్క్స్ ప్రపంచంలో దోపిడికి గురిఅవుతన్న వర్గం, దోపిడి వర్గాలకుమధ్య నిరంతర ఘర్షణ చోటు చేసుకుంటుందని ఆఘర్షణ నుంచే ప్రజా ఉద్యమాలు ఉద్భవిస్తాయని విశ్లేశించాయని తెలిపారు. తన స్నేహితుడు ఎంగిల్స్తో కలిసి మార్క్స్ రచించిన కమ్యూనిస్టుపార్టీ ప్రణాళిక ప్రపంచంలోఅనేక ప్రజా పోరాటాలకు మార్గదర్శిగా నిలవడంతో పాటు సమాజ పరిణామక్రమాన్ని తెలిపిందన్నారు. 21వ శతాబ్దంలో శాస్త్రీయ పరిజ్ఞానం పెరిగిన తరువాత ప్రపంచంలో ఆర్థిక సంక్షోభవం ఏర్పడినప్పుడు మార్క్స్ రచించిన దాస్ కాపిటల్ మాత్రమే పరిష్కారం చూపుతుందని ప్రసిద్ధిచెందిన వామపక్ష వ్యతిరేక భావం జాలం కలిగిన మేధావివర్గం దాస్ క్యాపిటల్ చదివి పరిష్కారాలు చూపారన్నారు. ప్రజాస్వామ్యదేశంలో అవినీతి దాని పతనాన్ని సైతం మార్క్స్ ముందే తెలిపారని, భారతదేశంలో ప్రస్తుతం నెలకొన్న సమస్యలకు మార్క్స్ ప్రతిపాధిత సిద్ధాంతాలే సరైన ప్రత్నాయ్నాలు చూపగలవని ప్రసాద్ తెలిపారు.

పార్టీ నిర్మాణం పోరాటం సైద్ధాంతికత తదితర విషయాలను సైతం మార్క్స్ అత్యుత్తమ సమాచారాన్ని కమ్యూనిస్టు శ్రేణులకు అందించడమే కాక ఆచరణలో చూపిన మహనీయుడున్నారు. ఆయన సిద్ధాంతాన్ని ముందుకు తీసుక పోవడంమే కమ్యూనిస్టుల కర్తవ్యంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యవర్గసభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్.కె. జానిమియా, శింగునర్సింహారావు, పోటు కళావతి,సి.హెచ్.సీతామహాలక్ష్మి, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, మిడికంటి వెంకటరెడ్డి, జిల్లా నాయకులు దొండపాటి రమేష్, పుచ్చకాయల సుధాకర్, తాటినిర్మల, పగిళ్ళ ఏసు, పావులూరి మల్లిఖార్జున్, యానాలి సాంబశివరెడ్డి, గాదె లక్ష్మినారాయణ, నూనె శశిధర్,యోబు, ఎస్.కె.సైదా, బి.రామకోటి, బి.శ్రావణ్, మేకల రవి, అచ్చన శ్రీను తదతరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో దుర్గా భవానీ ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం



ఖమ్మం సూర్య మేజర్ న్యూస్..

లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో గురువారం 14-3-2024 న డాక్టరు డి.పి.సి రావు మనవుడు చిరంజీవి సాయి రినీశ్ పుట్టిన రోజు సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో ఖమ్మం లోని బోనకల్ రోడ్డులోని దుర్గాభవానీ వృద్ధుల ఆశ్రమంలో వృద ్ధలకు ఒక్క రోజుకు టిఫిన్, మధ్యాహ్నం , రాత్రికి అన్నదానం చేయడమైనది. ఈ కార్యక్రమమునకు అధ్యక్షులు టి. క్రిష్ణారెడ్డి , కార్యదర్శి వేముల హనుమంతరావు, జోన్ చైర్మన్ డాక్టరు డి.పి. సి.రావు, ,మరియు లయన్ ర సభ్యులు అత్తలూరి గోవర్ధన్,అవోపా క్రిష్ణమూర్తి, మేకా దుర్గా నాగేశ్వరరావు, సోమశేఖర్, వి వెంకయ్య, ఆశ్రమ నిర్వాహకుడు బండారు నాగయ్య లు హాజరయ్యారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కల్లూరు ఆర్య వైశ్యులు



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ (14) :** పట్టణంలో వైశ్య కార్పొరేషన్ ఇచ్చిన సందర్భంగా స్థానిక కళ్యాణ మండపము నందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి కల్లూరు ఆర్య వైశ్యులు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. సిహెచ్ఎన్ఆర్ ఆర్యవైశ్య కళ్యాణ మండపము నందు, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా గురువారం పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమం నిర్వహించారు ఆర్యవైశ్య రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ పసుమర్తి చందర్రావు, ఆర్యవైశ్య మండల కమిటీ అధ్యక్షులు, అనుమో లు శ్రీనివాసరావు, పట్టణ కమిటీ అధ్యక్షులు చలవవాది నగేష్, సమక్షంలో ఆర్యవైశ్య పట్టణ పెద్దలు పాల్గొని పాలాభిషేకం. నిర్వహించడం ఈ కార్యక్రమానికి కళ్యాణ మండపం అధ్యక్షులు సంక సీతా రాంబాబు, చారు గుండ్ల అచ్యుత రావు, కొప్పురావూరి అంజయ్య,పసుమర్తి రాంబాబు, పసుమర్తి హనుమంతరావు, గుర్రం పూర్ణయ్య, గంధం భాస్కరరావు, దోసపాటి కృష్ణార్జునురావు,గుర్రం శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా పెడకంటి జన్మదిన వేడుకలు



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మార్చి (14) :** పట్టణంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు, ప్రతాప్ ల్యాబ్ అధినేత, పెడకంటి రామకృష్ణ జన్మదిన వేడుకలను సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య , చరవాణి ద్వారా ఆయనకు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అందులో బాగంగా, పట్టణంలో ఆయన నివాస గృహం లో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, పాలెపు రామారావు, మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెడకంటి జన్మదిన వేడుకలను బారీ కేక్ కట్ చేసి వారి జన్మదిన వేడుకలను వారు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కారల్ మార్క్స్ 141వగా వర్ధంతి వేడుకలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...** స్థానిక చలమాల సూర్య నారాయణ భవనంలో సిఐటియు పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ కారల్ మార్క్స్ 141 వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు మాట్లాడుతూ, కార్మిక వర్గ ప్రయోజనాల కోసం, పెట్టుబడిదారులను ఎండగట్టిన, గొప్ప చరిత్ర కలిగిన ప్రపంచ మేధావి కామ్రేడ్ కారల్ మార్క్స్ అని కొనియాడారు. పేద కార్మిక వర్గ ప్రయోజనాలను నేటి పార్కులు చట్టాలను రద్దు చేయాలని కేంద్రంలో ఉన్న బిజెపి అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల్ని తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు, మార్క్స్ మహనీయుడు కలలు కన్నా కార్మిక రాజ్యం ఏర్పాటుకు నిరంతరం శ్రమిస్తూ ఆయనకు ఘనమైన నివాళులు అర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు, సిఐటియు ఖమ్మం జిల్లా కమిటీ సభ్యురాలు మిట్టపల్లి నాగమణి,గుడిమెట్ల బాబు, అమాలి యూనియన్ నాయకులు మిద్దె స్వామి, నాగయ్య,మల్లెల వెంకటేశ్వరావు,ప్రసాదు, శ్రీను, సిపిఎం మండల నాయకులు నల్లమల్ల అరుణ్ ప్రతాప్, కండె. సత్యం,తదితరులు పాల్గొన్నారు.

# కేన్సర్ రోగుల సేవలకు సీఎం రేవంత్ చేయూత

## –బసవ తారకం కేన్సర్ ఆస్పత్రి లీజు గడువు పెంపు

## –సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ నామ, బాలకృష్ణ









**ఖమ్మం, మార్చి 14 : సూర్య మేజర్ న్యూస్.....** తెలుగు ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించిన బసవతారకం కేన్సర్ ఆసుపత్రి 24 సంవత్సరాలు గా రోగులకు విశిష్ఠ సేవలందిస్తోంది. కేన్సర్ ఆసుపత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ , బోర్డు సభ్యుడు నామ నాగేశ్వరరావు, ఇతర బోర్డు సభ్యులు వైద్య సిబ్బంది సహాయ సహకారాలతో దేశంలోనే అత్యున్నత కేన్సర్ హాస్పిటల్ లో ఒకటిగా పేరొందింది. గత ఇరవై నాలుగు ఏళ్లుగా కేన్సర్ రోగులకు వైద్య సేవలు అందిస్తున్న హైదరాబాద్ నగరంలోని బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి, రీసెర్చి ఇనిస్టిట్యూట్ భూమి లీజు గడువును మరో 30 సంవత్సరాల పాటు పెంచుతూ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, సమాజ సేవకుడు, మానవతావాది , పేదల పక్షపాతి, కేన్సర్ ఆసుపత్రి ట్రస్టు బోర్డు డైరెక్టర్ నామ నాగేశ్వరరావు గురువారం సీఎం రేవంత్ రెడ్డిని అతని నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

### కేన్సర్ రోగుల సేవల్లో 24 ఏళ్ళు

కేన్సర్ రోగుల సేవల్లో 24 ఏళ్ల ప్రస్థానం... కేన్సర్ రోగులకు సేవలందిస్తున్న బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి, రీసెర్చి ఇనిస్టిట్యూట్ కు లీజు గడువు పెంపు పట్ల నామ నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. 24 ఏళ్లుగా కేన్సర్ రోగులకు బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి అందిస్తున్న సేవలు, రీసెర్చి ఇనిస్టిట్యూట్ లో కేన్సరు పై సాగుతున్న పరిశోధనల గురించి నామ నాగేశ్వరరావు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. బసవతారకం హాస్పిటల్ సేవలను అభినందించిన సిఎం రేవంత్ రెడ్డి నామ సేవలను కొనియాడారు. ఆసుపత్రి ట్రస్టు ఛైర్మన్, సినీనటుడు నందమూరి బాలకృష్ణ ,బోర్డు డైరెక్టర్ల తరుపున సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

### ఎన్టీఆర్ కోసం నామ ఆరాటం

స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఖమ్మం పట్టణంతోపాటు పార్లమెంటులో పెట్టించిన ఘనత మన ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావుదే. పార్లమెంటులో నామ చేసిన పోరాటంతోనే కేంద్రప్రభుత్వం పార్లమెంట్ ఆవరణలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. దీంతోపాటు తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్న ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని ఖమ్మం ఎంపీ, లోక్ సభ పక్ష నాయకుడు నామ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. దీనికోసం రాజీలేని పోరాటం సాగించారు.

### అభివృద్ధితోపాటు స్వచ్ఛంద సేవలే నామ ఆశయం

ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంతోపాటు తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా ఎంపీగా, లోక్ సభ పక్ష నేతగా సమర్ధంగా పనిచేస్తూనే పేదల కోసం నామ నాగేశ్వరరావు పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఒక వైపు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి ట్రస్టు డైరెక్టరుగా రోగులకు సేవలు అందిస్తూనే మరో వైపు తన సొంత నిధులతో తన తండ్రి నామ ముత్తయ్య ట్రస్టును ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలను వివిధ రకాల సంక్షేమ పనులకు విరాళంగా అందిస్తున్నారు.

### విద్యార్థుల చదువుకు ఆర్థికసాయం

వేలాదిమంది పేద విద్యార్థుల చదువుల కోసం నామ ఆర్థిక సాయం అందిస్తున్నారు. విద్యార్థి దశలో చదువుకునేందుకు తాను పడిన కష్టాలు ఎవరూ పడకూడదని నామ నాగేశ్వరరావు పేద విద్యార్థుల చదువుకు చేయూత అందిస్తూ పేదల హృదయాల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్నారు. ఎన్నెన్నో స్వచ్ఛంద సేవలు చేస్తున్న నామ నాగేశ్వరరావును మనమందరం ఆశీర్వదిద్దాం.

### కుమారుడి పెళ్లికి రావాలని సీఎం రేవంత్ కు నామ ఆహ్వానం

ఈ నెల 15వ తేదీన బాపట్లలో జరగనున్న తన కుమారుడు నామ భవ్య తేజ – శేష మన్నో జ్యోతి వివాహా మహోత్సవానికి కుటుంబ సమేతంగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి కుమారుడి వివాహా పత్రికను అందజేసి, ఆహ్వానించారు. నామ వెంట ఆయన సోదరుడు నామ రామారావు, కుమారుడు భవ్య తేజ ఉన్నారు.

# క్రమశిక్షణకు మారుపేరు కూసుమంచి పాఠశాల.. డీఈవో సోమశేఖర శర్మ....




**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.....** విద్యార్థుల క్రమశిక్షణకు మారుపేరుగా కూసుమంచి నిలుస్తుందని, పట్టుదల,ఏకగ్రాతతో చదివి లక్ష్యాన్ని సాధించాలని డీఈవో సోమ శేఖర శర్మ అన్నారు. గురువారం కూసుమంచి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి అధ్యక్షతన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ. ఇక్కడి పిల్లల క్రమశిక్షణను చూస్తే ముచ్చటేస్తుందన్నారు. కార్పొరేట్ కు దీటుగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , సిబ్బంది కమిట్ మెంట్ తో పనిచేస్తున్నారని ప్రశంసించారు. తల్లిదండ్రులు విద్యార్థులను నిత్యం పాఠశాలకు పంపే విధంగా చూడాలన్నారు. పాఠశాలకు ప్రతిరోజు వస్తే చదవు అదే వస్తుందన్నారు. పాశ్చాత్య ధోరణలకు అలవాటు పడవద్దన్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పుకొచ్చారు. పదో తరగతి విద్యార్థులను చివరి పరీక్ష వరకూ పాఠశాలకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన తర్వాత ఏఏ కోర్సులు తీసుకోవాలో కెరీర్ గైడెన్స్ ఇస్తామన్నారు. ఉపాధ్యాయులు సూచనలు అందిస్తారని వాటి ప్రకారం ముందుకు సాగాలన్నారు. ఇంజినీరింగ్, డాక్టర్ కోర్సులే కాదు ... భవిష్యత్ ఉన్న కోర్సులు చాలా ఉన్నాయన్నారు. ఆరు, ఏడో తరగతి విద్యార్థులకు ఎండకాలంలో బేసిక్స్ నేర్పేందుకు బ్రిడ్జి కోర్సు పెట్టే ప్రణాళిక రచిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే 15 రోజుల ముందే 9 వ తరగతి విద్యార్థులకు పదో తరగతి ప్రారంభిస్తామన్నారు. దీనికి తల్లిదండ్రుల సహకరించాలన్నారు. 6,7,8 తరగతుల వారికి సాయంత్రం పూట చదవడం, రాయడం నేర్పిస్తామన్నారు. ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలు, రెండు జతల యూనిఫాం ఇస్తుందన్నారు. దాతలు సహకరించాలని కోరారు. వచ్చే విద్యా సంవతర్సం రెండు సార్లు వార్షికోత్సవం నిర్వహించాలనుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని సాధించాలన్నారు.

ఎంఈవో బీవీ రామాచారి మాట్లాడుతూ.. పరీక్షల సమయంలో విద్యార్థులను సెల్ ఫోన్, టీవీలకు దూరంగా ఉంచాలని... సంపూర్ణ ఆహారం అందించాలని సూచించారు. మాజీ సర్పంచ్ చెన్నా మోహన్ విద్యార్థుల స్నాక్స్ కోసం రూ. 5వేలు , వస్త్ర వ్యాపారి గంగాధర్ రూ. 3వేలు అందించారు. జేవీఆర్ కళాశాల వారు అందించిన పరీక్షల సామగ్రిని విద్యార్థులకు డీఈవో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో డీఈవో మొక్కలు నాటారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉర్రూతలుగించాయి. ఈ కార్యక్రమంలో ఈశ్వర మాధారం హెచ్ఎం వెంకటరెడ్డి, జేవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి, ఎస్ఎంసీ మాజీ చైర్ పర్సన్ మైమునా, రెడ్యా నాయక్, నేస్తం ఫౌండేషన్ నాగార్జున ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ ఏలూరి శ్రీనివాసరావు

## ఉత్సాహంగా వీడ్కోలు వేడుక



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** ఏనుకూరులోని బాలికోన్నత పాఠ శాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో గురువారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ బాదావత్ రవి హాజరై మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. బాల్యవివాహాలు ఎక్కడ జరుగుతున్న భయపడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో బాలికలు చేసిన జానపద, సినిమాపాటల డ్యాన్సులకు విద్యార్థులు చప్పట్లు కొడుతూ కేరింతలతో సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లు కే పాండురంగయ్య, సైదయ్య,ఉపాధ్యాయులు చంద్రిక, సుభాషిని, సత్యవతి, నిర్మల, లతా, అన్నపూర్ణ,అనిత,రాఘవరావు,శ్రీధర్ ,కస్తూరి,సుజాత,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయములో శ్రీ అనూ పబ్లికేషన్స్ కాంపిటీషన్ బుక్స్ పై అవగాహన





**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శ్రీ అనూ పబ్లికేషన్స్ కాంపిటీషన్ బుక్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో డీఎస్సీ , టిఆర్టి ఆశావహక్కులకు టెస్టులు నిర్వహించి టాప్ వచ్చిన అభ్యర్థులకు ఉచితంగా పుస్తకాలు అందించడం జరిగింది . సిలబస్ ఆధారిత పుస్తకాలను ముద్రించి అభ్యర్థులకు ఖమ్మం లోనే తిరుమల ఇతర బుక్స్టాల్ నందు అందుబాటులో ఉంచడం జరిగిందని పేర్కొన్నారు . పోటీపరీక్షలలో ప్రత్యేకంగా 2006 నుండి ఇప్పటి వరకు చాలా మంది అభ్యర్థులు ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడ్డారని అన్నారు .3 వ తరగతి నుండి 8 వ తరగతి లెవెల్ 9,వ తరగతి ,10 వ తరగతి స్కూల్ బుక్స్ ఆధారంగా రూపొందించడం జరిగిందని ,04-03-2024 తేదీన ప్రకటించిన సిలబస్ ప్రకారంగా రూపొందించిన ఏకైక పుస్తకమని అన్నారు . కాంపిటేషన్ ఎగ్జామ్స్ కావల్సిన మెలకువలు ఈజీ మెథడు పోటీ పరీక్షల్లో మరింత అవగాహన కల్పించారు . ప్రతి అభ్యర్థి అను పబ్లికేషన్స్ వారి ఆఫర్లు ఇస్తున్న ఈ పుస్తకాలను కొని ఎగ్జామ్ కి ప్రిపేర్ కావాల్సిందిగా డైరెక్టర్ ఎస్ జి టి అండ్ ఎస్ ఏ టాపర్ శివయ్య పొన్నగంటి కోరారు . ఈ ప్రోగ్రాంను లైబ్రరీ నాగన్న ఆధ్వర్యంలో జయప్రదం చేశారు.

# మత్స్య శాఖలో అధునాతన సాంకేతికలు :

## -మత్స్య రైతన్నలకు సలహాలు సూచనలు :





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**
మత్స్య పరిశోధన స్థానము, పాలేరు దివంగత మాజీ దేశ ప్రధాని పీ వీ నరసింహారావు తెలంగాణ రాష్ట్ర పశు వైద్య విశ్వవిద్యాలయం, హైద్రాబాద్ వారి ఆధ్వర్యంలో జాతీయ మత్స్య అభివృద్ధి మండలి వారి ఆర్థిక సహాయ సహకారంతో , తెలంగాణ రాష్ట్ర మత్స్య కారులకు జరుగుతున్న "ఆక్వాకల్చర్, ఉత్పత్తి వ్యవస్థలలో, అధునాతన సాంకేతికలు"అను అంశం పై 3 రోజుల నైపుణ్య శిక్షణ కార్యక్రమం మొదటిరోజు విజయవంతంగా ప్రారంభమైనదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం ,సూర్యాపేట, నల్గొండ ,భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి జిల్లాలో నుంచి 25 మంది మత్స్య మత్స్యకారులు హాజరైనట్లు వారు తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వి. రజిని అసిస్టెంట్ డైరెక్టర్ హెచ్ఆర్డి ఫిషరీస్ శాఖ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ ఆమె మాట్లాడుతూ, మత్స్య పరిశోధన స్థానం వారు కల్పిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర రైతులందరూ సద్వినియోగ పరచుకొని, తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న మత్స్య ఉత్పత్తిని రాబోవు రోజుల్లో దీనికి అనుగుణంగా చేసే దిశగా వారి సహాయ సహకారాలు అందించాలని ఆమె తెలిపారు. డాక్టర్ ఎం శ్యాంప్రసాద్ సీనియర్ శాస్త్రవేత్త హెడ్ మాట్లాడుతూ, వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన, మత్స్య రైతన్నలకు వారు స్వాగతం పలుకుతూ , ఒక మత్స్య రైతు చేపల పెంపకంలో చెరువు తయారీ దగ్గర నుంచి చాపల మార్కెటింగ్ వరకు చేపలు పంపకంలో వారు పాటించవలసిన మెరుగైన యాజమాన్య పద్ధతుల గురించి అధునాతన సాంకేతిక పద్ధతులైన పంజరాలలో చాపల పెంపకం దడిల్లలు చేపల పెంపకం బయోఫిక్ సర్కులేటరీ ఆక్వాకల్చర్ల గురించి మా శాస్త్రవేత్తలు క్షుణ్ణంగా వివరిస్తారని వారు తెలుపుతూ మన తెలంగాణ రాష్ట్ర మత్స్య కారులు ఎక్కడ నేర్పే ప్రతి అంశాన్ని ఆచరణలో పెట్టి మంచి విజయాలు సాధించాలని వారు కోరారు. గురువారం ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన బి లవ కుమార్ సీనియర్ సైంటిస్ట్ రిటైర్డ్ కెవికె గడిపల్లి మాట్లాడుతూ, ప్రస్తుతం భవిష్యత్తులో ఆక్వాకల్చర్ ఉత్పత్తి వ్యవస్థలలో అధునాతన సాంకేతికల యొక్క లాభనష్టాలు వాటి ప్రాముఖ్యతల గురించి మత్స్య కారులకు క్షుణ్ణంగా వివరించారని వారు తెలిపారు. బి రవీందర్ మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ, ప్రపంచ దేశ రాష్ట్రవ్యాప్తంగా చేపల పెంపకం యొక్క స్థితిగతుల గురించి చేపల పెంపకం యొక్క ఆవశ్యకతలను గురించి వివరంగా తెలంగాణ మత్స్యరైతులకు వారు వివరించారు.

# ఎస్సీ కార్పొరేషన్ ఈ.డి గా నియామక భాద్యతలు

## -చేపట్టిన ఏలూరి శ్రీనివాసరావుకి అభినందనల వెల్లువ



**ఖమ్మం (సూర్య బ్యూరో)**
ఏలూరి శ్రీనివాసరావు గురువారం ఐ డి ఓ సి లో ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా జాయిన్ అయిన సందర్భంగా ఐడిఓసి లోని వివిధ డిపార్ట్మెంట్ల ఉద్యోగులు ఉద్యోగ సంఘ నాయకులు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ నాయకులు పంచాయతీరాజ్ ఉద్యోగ సంఘ నాయకులు, నాలుగో తరగతి సంఘ నాయకులు, డ్రైవర్ల సంఘ ఉద్యోగ సంఘ నాయకులు, అంగన్వాడీ టీచర్ల యూనియన్ నాయకులు అభినందనలు తెలియజేశారు.

# ప్రజాహిత యాత్రకు మద్దతు తెలిపిన బి.జే.పి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**
కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ కరీంనగర్ పార్లమెంటు పరిధిలో చేస్తున్న ప్రజాహిత యాత్రకు మద్దతు తెలుపుతూ ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి వెళ్లి వారికి మద్దతు తెలిపారు.